అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 284 | 26-11-2025 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## భారతీయ సాంస్కృతిక చైతన్యానికి
# సాక్షి అయోధ్య

- రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేటితో పూర్ణాహుతి
- ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం
- ధ్వజారోహణతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయి
- అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాని మోడీ





2లో

## మోగిన స్థానిక
# ఎన్నికల నగారా



- మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ
- డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడి

6లో

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం

వేములవాడ, అక్షరకలం ప్రతినిధి



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. కాంగ్రెస్ నేతలు, అధికారులతో కలిసి వేములవాడ మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంగళవారం ఉదయం ఆయన పరిశీలించారు. ఇన్‌ఛార్జ్ కలెక్టర్ గరిమ అగర్వాల్, పార్టీ నేతలతో కలిసి గృహ సముదాయం వద్ద బేస్‌మెంట్‌పై నిల్చొని పరిశీలిస్తున్న క్రమంలో ఒక్కసారిగా అది కుంగింది. ఈ ఘటనతో అధికారులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన కాంగ్రెస్ నేతలు.. ఆది శ్రీనివాస్ కింద పడిపోకుండా పట్టుకోవడంతో ప్రమాదం తప్పింది.



2

## భారతీయులు 500 ఏళ్ల కల నెరవేరింది

- అయోధ్య కోసం ఎందరో త్యాగాలు ..బలిదానాలు
- వారి ఆత్మలకు నేటితో శాంతి చేకూరుతుంది
- ధ్వజారోహణ్ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

## మహిళలను ఆర్థికంగా బలోపేతమే లక్ష్యం

### పెగడపల్లిలో వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిన మంత్రి

జగిత్యాల, అక్షరకలం ప్రతినిధి



మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద మండలం లోని మహిళా సంఘ సభ్యులకు రూ.2 కోట్ల 19 లక్షల 95 వేల 800 వడ్డీ లేని రుణాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు వ్యాపారంలో రాణించేందుకు గాను వారికి ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ లాంట్లను ప్రభుత్వం కేటాయిస్తోందన్నారు. దీనికి తోడు వ్యాపారాలు చేసుకునేందుకు రుణాలు కూడా అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూధన్ గౌడ్, డీఆర్డీవో తదితరులున్నారు.

## జిహెచ్ఎంసి సమావేశంలో
# గందరగోళం

- వందేమాతరం గీతానికి అవమానం
- సీట్లలోంచి లేవని..
- ఎంఐఎం సభ్యులు
- బిజెపి అభ్యంతరంతో తీవ్ర వాదోపవాదాలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో మంగళవారం తీవ్ర గందర గోళం నెలకొంది. వందేమాతరం, జయ జయహే తెలంగాణ గీతాల ఆలాపన సమయంలో మజ్లిస్ కార్పొరేటర్లు కుర్చీలో నుంచి లేవలేదు. దీంతో బీజేపీ కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. వందేమాతర గీతం పాడితేనే దేశంలో ఉండాలంటూ వారు బిగ్గరగా నినాదాలు చేశారు. దాంతో బీజేపీకి వ్యతిరేకంగా ఎంఐఎం కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. ఇరు పార్టీల కార్పొరేటర్లు.. ఈ సమావేశంలో టేబుల్స్ ఎక్కి హంగామా చేశారు. దాంతో మార్షల్స్ రంగంలోకి దిగి.. వారిని బయటకు తీసుకు వెళ్లే ప్రయత్నం చేశారు.



## జిహెచ్ఎంసి పరిధి
# మరింత విస్తరణ

- ఓఆర్ఆర్ లోపలా, బయట ఉన్న మున్సిపాలిటీల విలీనం
- మొత్తం 27 మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం
- కొత్తగా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు నిర్ణయం
- ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు
- పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడులకు ఆహ్వానం
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్నా 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను డిప్యూటి సిఎం,మంత్రి శ్రీధర్‌బాబు ,జూపల్లి కృష్ణారావులు మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.



6 లో..

## చెక్ డ్యామ్ కూల్చివేత ఇసుక మాఫియా పనే

గుంపుల వద్ద డ్యామ్‌ను పరిశీలించిన హరీష్ రావు

# భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య





## రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేటితో పూర్ణాహుతి

### ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం

### ధ్వజారోహణతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయి

### అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాని మోడీ

అయోధ్య, అక్షరకలం ప్రతినిధి

భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షిగా అయోధ్య నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అయోధ్య రామాలయం శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభిం చారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని మోదీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యకమ్రంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగారో అయోధ్య చెబుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు. రామభక్తుల సంకల్పం సిద్ధించింది. కోట్లాది మంది కల సాకారమైంది. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం లభించింది. 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నా. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగింది. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక. శ్రీరాముడి సిద్ధాంతాలను ఈ జెండా ప్రపంచానికి చాటుతుంది. స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుంది. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెబుతుందని మోదీ పేర్కొన్నారు. రాముడు కులం చూడడు.. కేవలం భక్తి మాత్రమే చూస్తాడు. ధర్మధ్వజంపై కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని తెలిపారు. అయితే మన చుట్టూ కొందరు ఇంకా బానిస భావజాలంతో ఉన్నారు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని వారు అంటున్నారు. అలాంటి బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడు. ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు. ఇది మన డీఎన్‌ఏలోనే ఉంది. శతాబ్దాల క్రితమే భారత్‌లో ప్రజాస్వామ్య విధానం ఉంది. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెబుతోంది. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలి. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. కాషాయ జెండా సూర్యవంశానికి చిహ్నమని, ఓం అక్షరం.. కోవింద వృక్షం .. రామరాజ్యానికి సంకేతంగా నిలుస్తుందన్నారు. సంకల్పానికి, సక్సెస్‌కు ఈ జెండా చిహ్నమన్నారు. వందేళ్ల పోరాటానికి.. రాబోయే వేల శతాబ్దాలకు ఈ జెండా రాముడి విలువలను చాటుతుందన్నారు. సత్యమే ధర్మం అని ప్రధాని మోదీ అన్నారు. వివక్ష, బాధ ఉండకూడదని, శాంతి.. సంతోషం ఉండాలన్నారు. పేదరికం ఉండకూడదని, ఎవరూ నిస్సహాయంగా ఉండరాదన్నారు. గుడికి రాలేని వారు, గుడిపై ఎగురుతున్న జెండాను చూసినా.. వారికి అంతే పుణ్యం దక్కుతుందని మన గ్రంధాలు చెబుతాయని, చాలా దూరం నుంచి కూడా జెండాను చూసి రామ్‌లల్లా పుట్టిన ప్రదేశం ఇదే అన్న ప్రేరణ పొందవచ్చు అన్నారు. ఈ అద్భుతమైన సందర్భంలో కోట్లాది మంది రామ భక్తులకు హృదయ పూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. రామాలయ నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రామాలయ నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడు, కళాకారుడు, ప్లానర్, ఆర్కిటెక్ట్, వర్కర్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు.













# భారతీయులు 500 ఏళ్ల కల నెరవేరింది

### అయోధ్య కోసం ఎందరో త్యాగాలు ..బలిదానాలు

### వారి ఆత్మలకు నేటితో శాంతి చేకూరుతుంది

### ధ్వజారోహణ్ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్

అయోధ్య, అక్షరకలం ప్రతినిధి

అయోధ్య రామాలయ నిర్మాణం కోసం ఎందరో త్యాగాలు చేశారని, వారి ఆత్మలు ఈరోజు సంతోషంగా ఉంటాయని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. అయోధ్యలో బాలరాముడి ఆలయ శిఖరంపై ప్రధానమంత్రి మోదీతో కలిసి కాషాయ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, ఈరోజు ఎంతో శుభదినమని, ఈ క్షణాల కోసం, రామాలయ నిర్మాణం కోసం ఎందరో త్యాగాలు చేశారని, వారి ఆత్మలకు నేటితో శాంతి చేకూరిందని అన్నారు. 'మహంత్ రాజచంద్ర దాస్ మహరాజ్, దాల్మియా, అశోక్ సింఘాల్ సహా అనేక మంది సాధువులు, విద్యార్థులు, అన్నిరంగాలకు చెందిన ప్రజలు ప్రాణత్యాగాలు చేశారు. ఆలయ నిర్మాణం కోసం వారు కన్న కలలు నేటికి ఫలించాయి' అని మోహన్ భాగవత్ అన్నారు. ఈరోజుతో ఆలయ శాస్త్రీయ పక్రియ పూర్తయిందని, ధ్వజారోహణ నిర్వహించుకున్నామని పేర్కొన్నారు. రామాలయ నిర్మాణం కోసం 500 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం కాషాయ జెండా, భగవధ్వజం, ధర్మధ్వజం ఈరోజు ఆలయ శిఖరంపై ఆవిష్కృతమైందని మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు తమ సత్వగుణాన్ని 500 ఏళ్లుగా చాటుకుంటూ వచ్చారని, ఎట్టకేలకు రామ్‌లల్లా మందిర నిర్మాణం జరిగి బాలరాముడు మన కళ్లముందు ఉన్నారని అన్నారు. సత్యం, ధర్మానికి రామాలయం ప్రతీక అని పేర్కొన్నారు. మన పూర్వీకులు మనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు చెప్పుకునే రోజు ఇదని అన్నారు. ఈదేశంలో పుట్టిన వారంతా మన పెద్దసోదరులని, ఎన్నో అంచనాలతో ప్రపంచం మనవైపు చూస్తోందని, వాటిని సాకారం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ నిర్మాణం కోసం ఎంతో మంది ఆశతో ఎదురుచూశారని.. వారి సంకల్పం నేటితో నెరవేరిందని చెప్పుకొచ్చారు. ప్రపంచానికి శాంతి, శ్రేయస్సును వ్యాపింపజేసిన రామరాజ్య 'ధ్వజం' ఇప్పుడు శిఖరంపై కూర్చుందని తెలిపారు. ధ్వజం అనేది ఒక చిహ్నం అని చెప్పారు. 500 సంవత్సరాల కల ఇన్నాళ్లకు నెరవేరిందని తెలిపారు.ఇక ధ్వజారోహణ కార్యక్రమానికి ముందు ప్రధాని మోడీ, ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రత్యేక పూజలు చేశారు. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనందిబెన్ పటేల్ హాజరయ్యారు.రామ జన్మభూమి ట్రస్ట్ సభ్యుల సమక్షంలో జెండా ఆవిష్కరణ జరిగింది. సాధువులు, ప్రముఖులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. 'ధ్వజ్ ఆరోహణ్' కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ జెండా లంబకోణ త్రిభుజాకారంలో సూర్యుని చిహ్నాన్ని కలిగి ఉంది. శాశ్వత శక్తి, దైవిక తేజస్సు, ధర్మం, జ్ఞానోదయాన్ని సూచిస్తుంది. శ్రీరాముడితో సంబంధం ఉన్న అన్ని లక్షణాలు ఈ జెండాలో కనిపిస్తాయి. 'ఓం' చిహ్నంతో చెక్కబడిన జెండాను ఆలయ 'శిఖర్' పైన ఉంచారు.

# జిహెచ్ఎంసి పరిధి మరింత విస్తరణ

### ఓఆర్‌ఆర్ లోపలా, బయట ఉన్న మున్సిపాలిటీల విలీనం

### మొత్తం 27 మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం

### కొత్తగా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు నిర్ణయం

### ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు

### పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడులకు ఆహ్వానం

### తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్నా 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను డిప్యూటి సిఎం,మంత్రి శ్రీధర్‌బాబు,జూపల్లి కృష్ణారావులు మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో హైదరాబాద్ పరిధి మరింత పెరుగుతందన్నారు. అంతేకాకుండా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రులు తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చినట్లు వివరించారు. ఈ క్రమంలోనే 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్రమంలో 2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలుకు కేబినెట్ ఆమోదించింది. పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడుల ఆహ్వానించాలన ఇనిర్ణయించారు. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకొచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్‌ల వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ముందుగా మన డిస్కమ్‌లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది.కొత్త పరిశ్రమలకు సొంతగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం కోసం కేబినేట్ ఆమోదించింది. పాల్వంచ, మక్తల్‌లోనూ ప్లాంట్ల నిర్మాణ అవకాశాలపై పరిశీలన చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్‌ను 3 సర్కిళ్లుగా విభజించి భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయించారు. భూగర్భ విద్యుత్ వ్యవస్థతోపాటు టీ ఫైబర్ కేబుళ్ల ఏర్పాటు చేయనున్నారు. భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపునకు ఆమోదించారు. అలాగే ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్‌కు 40 ఎకరాలు కేటాయింపు ఇవ్వనున్నారు. జూబ్లీహిల్స్‌తోపాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటుకు నిర్ణయించారు.



తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

గెజిట్ నెం. 160/25
ఫైల్ నెం. G2/1598/25 Dt. 24-11-2025

భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

ఫారం. 6
ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట్ మండలంలోని లక్కారం గ్రామము వద్ద అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ. 6.12 గుంటలు/సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.జి.ఐ.యస్.పి. యూనిట్-1 నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 6.12 గు॥ భూమి అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్
గ్రామము: లక్కారం మండలం:తెల్కపల్లి జిల్లా:నాగర్‌కర్నూల్

| క్ర. స. | సర్వే నెం./ ఎస్.డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/ అరుతడి /తరి | భూసేకరణ ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ. సెంట్లు/ ఎ. గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు [illegible] | [illegible] | నిర్మాణములు [illegible] | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 328 | పట్టా | మెట్ట | 1.23 | కేసాని పెండయ్య తండ్రి బాక కిష్టయ్య (1.23) కె. గోవర్ధన్ రావు తండ్రి పాండు రంగారావు కేసాని సుధాకర్ రావు తండ్రి పాడు రంగారావు | 329 | 253 | 327 | 248 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 329 | పట్టా | మెట్ట | 0.38 | రేణుక భర్త చిన్న హుసేన్ (0.09) వెంకటయ్య తండ్రి బాలస్వామి (0.12) నర్సింహ్మారెడ్డి తండ్రి ముత్యాల్ రెడ్డి రాంరెడ్డి తండ్రి ముత్యాల్ రెడ్డి (0.17) శ్రీనివాస్ రెడ్డి తండ్రి ముత్యాల్ రెడ్డి చీమర్ల ముత్యాల్ రెడ్డి తండ్రి బాలారెడ్డి మన్నెం పెద్ద హుసేన్ తండ్రి బాలయ్య మన్నెం అలివేల భర్త బక్కయ్య మన్నెం లక్ష్మయ్య తండ్రి ఈదన్న మన్నెం పరశరాములు తండ్రి ఈదన్న మన్నెం బక్కయ్య తండ్రి ఈదన్న సున్నం వెంకటేశ్వర్లు తండ్రి సున్నం బాలస్వామి | 338 | 328 | 331 | 252 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 339 | పట్టా | మెట్ట | 2.14 | సున బాలస్వామి తండ్రి చంద్రయ్య (0.25) పరిపూర్ణయ్య తండ్రి జగదీశ్వరయ్య (0.09) మన్నె హుసేన్ తండ్రి (0.10) బాలస్వామి తండ్రి బాలకిష్టయ్య (0.10) మన్నె బాలయ్య తండ్రి ఎల్లయ్య (0.13) మన్నె రాములు తండ్రి కాశన్న (0.13) మన్నె మాశన్న తండ్రి ఎల్లయ్య (0.14) సురభి రఘుపతిరావు తండ్రి బుగ్గరావు మన్నెం బాలస్వామి తండ్రి ఐదమయ్య మన్నెం బాల వీరయ్య తండ్రి ఐదమయ్య మన్నెం చంద్రమ్మ భర్త ఐదమయ్య పాత్కుల బాల్ చంద్రయ్య తండ్రి అంకులయ్య సున్నం బాలస్వామి తండ్రి చంద్రయ్య మన్నెం బాలస్వామి తండ్రి బాలకిష్టయ్య మన్నెం బాలయ్య తండ్రి చిన్న బాలయ్య | 340 | 329 | 338 | 252 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 340 | పట్టా | మెట్ట | 0.15 | దొల్ల బాలయ్య తండ్రి కర్రెయ్య మాసన్న తండ్రి నరయ్య (0.15) టి. మల్లయ్య తండ్రి నిరంజన్ జి. చంద్రయ్య తండ్రి బాలయ్య పాత్కుల వెంకటస్వామి తండ్రి అంకులయ్య పాత్కుల భగవంతు తండ్రి పాత్కుల అంకులయ్య తలారి నరహరి తండ్రి తలారి నరింజన్ తలారి కొండయ్య తండ్రి తలారి నిరంజన్ తలారి చిన్నయ్య తండ్రి తలారి నిరంజన్ తలారి బాలస్వామి తండ్రి తలారి నిరంజన్ గజ్జె చంద్రమ్మ భర్త చంద్రయ్య పాత్కుల తిరుమలమ్మ భర్త పాత్కుల చంద్రయ్య పాత్కుల లక్ష్మమ్మ అలియాస్ తలారి లక్ష్మమ్మ భర్త నిరంజన్ చీర్ల వెంకటమ్మ భర్త చీర్ల నర్సింహ్మా | 363/ 24 | 339 | 338 | 247 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 363 | లావునీ పట్టా | మెట్ట | 1.02 | కొల్లె ఎల్లయ్య తండ్రి రాములు 0.28 బిచ్చన్న తండ్రి పెద్ద చెన్నయ్య తాలరి రాధ భర్త నరహరి (0.14) బాషమోని కొండయ్య తండ్రి నారాయణ టి. మల్లయ్య తండ్రి నిరంజన్ మన్నెం పెద్ద రాములు తండ్రి బాల్ చంద్రయ్య మన్నెం చిన్న రాములు తండ్రి బాల్ చంద్రయ్య మన్నెం సురేష్ తండ్రి బాల్ చంద్రయ్య మన్నెం ఎల్లస్వామి తండ్రి బాల్ చంద్రయ్య మాయిని శివశంకర్ తండ్రి మల్లయ్య గజ్జల నిరంజన్ తండ్రి బాలయ్య తలారి పెంటయ్య తండ్రి బక్కయ్య పుట్ట రమేష్ తండ్రి కృష్ణయ్య బాషమోని బలరాం తండ్రి నారాయణ మాదం శెట్టి బాలయ్య తండ్రి మన్నెం మశయ్య తండ్రి ఈదయ్య బాషమోని రాములు తండ్రి నారాయణ పుట్ట బాల్ రాజు తండ్రి వెంకటేశ్వర్లు బాషమోని స్వామి తండ్రి నారయ్య మిద్దె చెన్నయ్య తండ్రి పుల్లయ్య దూర్ల బాలమశన్న తండ్రి బాలయ్య వరికుప్పల రామస్వామి తండ్రి బాలకిష్టయ్య ఇతరులు | 363/ 15 | 340 | 363/ 20 | 363/ 18 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 6.12 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్ -1 నాగర్ కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా **ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., యూనిట్ -1 నాగర్ కర్నూల్,** గారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సేకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, యూనిట్ -1 నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 42, తేది.11.11.2025 ద్వారా భూసేకరణ, నష్ట పరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-II అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

R.O.No.875/LA-PP/Advt/2025-26


# సింగర్ జుబీన్ గార్గ్‌ది ముమ్మాటికీ హత్యే

## అసెంబ్లీలో అసోం సీఎం బిస్వశర్మ వ్యాఖ్య

**గౌహతి,**

ప్రముఖ సింగర్ జుబీన్ గార్గ్ మరణంపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. జుబీన్ గార్గ్ ప్రమాదవశాత్తూ చనిపోలేదని.. అతడిని హత్య చేశారంటూ అసెంబ్లీ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో కూడా ఆయన మీడియా ముందు ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ సారి శాసన సభ వేదికగా జుబీన్ మరణంపై సీఎం హిమంత ఈ సంచలన కామెంట్స్ చేయడం సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. మంగళవారం అస్సాం అసెంబ్లీలో గార్గ్ మరణం గురించి చర్చించడానికి ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఈ సందర్భంగా సీఎం హిమంత బిస్వా శర్మ మాట్లాడుతూ.. జుబీన్ గార్గ్ ది ప్రమాదం కాదని, ఆయన్ను చంపేశారని ఆరోపించారు. మరోవైపు గార్గ్ మరణంపై దర్యాప్తు చేస్తున్న ఏకసభ్య కమిషన్ వాంగ్మూలాలు నమోదు చేయడానికి, సాక్ష్యాలను సమర్పించడానికి గడువును డిసెంబర్ 12 వరకు పొడిగించింది. గౌహతి హైకోర్టు సిట్టింగ్ జడ్జి జస్టిస్ సౌమిత్ర సైకియా నేతృత్వంలోని కమిషన్ నవంబర్ 3 నుంచి విచారణను ప్రారంభించింది. దీనికి సంబంధించిన నివేదికను సమర్పించే గడువు నవంబర్ 21తో ముగిసింది. దీంతో గడువును డిసెంబర్ 12 వరకు పొడిగిస్తూ ఏకసభ్య కమిషన్ సోమవారం నిర్ణయం తీసుకుంది. గార్గ్ మరణంపై అసలు విషయాలు తెలుసుకునేందుకు అస్సాం ప్రభుత్వం ఈ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ప్రముఖ సింగర్ జుబీన్ గార్గ్ సెప్టెంబర్ 19న మరణించిన విషయం తెలిసిందే. సింగపూర్ వెళ్లిన జుబీన్ అక్కడ ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఆయన మరణంపై పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీంతో సీఎం హిమంత బిశ్వ శర్మ ఆదేశాల మేరకు జుబీన్ మృతిపై ఏకసభ్య కమిషన్ దర్యాప్తు ముమ్మరం చేసింది.

# నెతన్యాహు భారత పర్యటన రద్దు

## ఇటీవలి ఢిల్లీ పేలుళ్లతో నిర్ణయం

**న్యూఢిల్లీ,**

ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు భారత్ పర్యటన మరోసారి రద్దయింది. ఇటీవల ఢిల్లీ ఎర్రకోట పేలుళ్లతో దేశంలో భద్రతా పరిస్థితులు సున్నితంగా మారిన నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ ఏడాది నెతన్యాహు పర్యటన రద్దవడం ఇది మూడో సందర్భం కావడం విశేషం. నెతన్యాహు ఈ సంవత్సరం చివరిలో భారత్‌ను సందర్శించాలని ప్రాథమికంగా నిర్ణయించినప్పటికీ, ఎర్రకోట బాంబు దాడి నేపథ్యంలో ఆయన షెడ్యూల్‌లో మార్పు చేశారు. అంతకుముందు సెప్టెంబర్ 19 న జరగాల్సిన ఒక రోజు పర్యటనను కూడా రద్దు చేసిన సంగతి విదితమే. అదేవిధంగా ఈ ఏడాది ఏప్రిల్‌లో ముందుగా నిర్ణయించిన పర్యటన కూడా వాయిదా పడింది. బెంజమిన్ నెతన్యాహు భారత్‌కు చివరిసారిగా 2018లో వచ్చారు.


# రిజర్వేషన్లలో బిసిలకు న్యాయం దక్కేనా

## పంచాయితీల్లో బిసిల కోటాపై సర్వత్రా అనుమానాలు


## పలుచోట్ల తప్పుల తడకగా సాగిందంటూ నిరసనలు

**హైదరాబాద్,**

పంచాయితీ ఎన్నికలుకు సంబంధించి బిసి రిజర్వేషన్ల కేటాయింపులో గందరగోళం నెలకొన్నదని పలు బిసి సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీసీ కోటా గతం కంటే తగ్గిపోయింది. అన్ని జిల్లాల వివరాలను సేకరించి త్వరలోనే సీఎస్‌ను కలిసి ఫిర్యాదుచేస్తాం అని అంటున్నారు. న్యాయం చేయకుంటే కోర్టుల ద్వారా పోరాటం చేసేందుకైనా సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలోని బీసీ మంత్రులు, ప్రజాప్రతినిధులు ఈ అన్యాయంపై తక్షణం స్పందించాలని వారు కోరుతున్నారు. కోటా తగ్గింపునకు వ్యతిరేకంగా 30న చలో హైదరాబాద్ నిర్వహిస్తాం అని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. చాలా జిల్లాల్లో గతంలో కంటే బీసీ కోటా తగ్గిపోయినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయన్నారు. 42 శాతం రిజర్వేషన్లు దేవుడెరుగు కనీసం ఇప్పటికే ఉన్న బీసీ రిజర్వేషన్లకే రాష్ట్ర ప్రభుత్వం గండి కొడుతున్నదని మండిపడ్డారు. వాస్తవంగా




2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 18శాతం నుంచి 22.79 వరకు రిజర్వ్ అయ్యాయి.కానీ, ప్రస్తుతం రాష్ట్రంలో అనేక కొత్త పంచాయతీలు ఏర్పడినప్పటికీ, ప్రస్తుతం బీసీలకు 16 నుంచి 20 శాతానికి మించి రిజర్వేషన్లు దక్కడంలేదని వివరిస్తున్నారు. అనేక డివిజన్లు, మండలాల్లో బీసీలకు ఒకటి కూడా సర్పంచ్ సీటు రిజర్వు కాలేదని, గత ఎన్నికల్లో కంటే కనీసం రెండు మూడు స్థానాల వరకు బీసీ కోటాను తగ్గించారని ఆందోళన వ్యక్తం చేసారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఖరారు చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేస్తూ జీవో-46 విడుదల చేసింది. సర్పంచ్ స్థానాలకు 2011 జనాభా లెక్కలను, వార్డు మెంబర్ స్థానాలకు 2024 ఇంటింటి సర్వే లెక్కలను పరిగణన లోకి తీసుకోవాలని స్పష్టంచేసింది. అయితే, రాష్ట్రాలు నిర్వహించిన కులగణన సర్వేలకు చట్టబద్ధత లేదని, పారదర్శకత ఉండబోదని, ఆ సర్వే గణాంకాలు చెల్లబోవని కేంద్రం ఇప్పటికే అనేకసార్లు స్పష్టంచేసింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇంటింటి సర్వే గణాంకాలను ప్రామాణికంగా తీసుకోవాలని చెప్పడం చర్చనీయాంశంగా మారింది. జనాభాగణన అంశం




7వ షెడ్యూల్‌లో కేంద్ర జాబితాలోని అంశం. గణాంకాల సేకరణ చట్టం-2008 ప్రకారం సర్వే నిర్వహించాలన్నా కొన్ని నిబంధనలను పాటించాల్సి ఉన్నది. స్వయం ప్రతిపత్తి కలిగిన కమిషన్‌ను ఏర్పాటు చేయడంతోపాటు గణాంకాల సేకరణకు ఒక ప్రభుత్వ శాఖను నోడల్ డిపార్ట్‌మెంట్‌గా నియమించాలి. నేషనల్ ప్లానింగ్ అండ్ ఇంప్లిమెంటేషన్ డిపార్ట్‌మెంట్, స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్, ఎన్ఎస్ఎస్‌వో తదితర విభాగాల నుంచి రాష్ట్రానికి చెందిన తాజా ఇండ్ల జాబితాను, బ్లాక్‌వారీ గా రూపొందించిన హౌసింగ్ మ్యాపులను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలకు సంబంధించిన స్థితిగతులను తులనాత్మక అధ్యయనం చేయాల్సి ఉంటుంది. తుదకు అన్నింటినీ క్రోడీకరించి, విశ్లేషించి తుదకు కేంద్రం ఆమోదంతో ఆ గణాంకాలను ప్రామాణికంగా పరిగణనలోకి తీసుకునే అవకాశముంటుంది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రూ.160 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో 2024 నవంబర్‌లో ఇంటింటి సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో మొత్తంగా 3.7 కోట్ల మంది జనాభా ఉండగా, అందులో 96.9శాతం మందిని సర్వే చేసి వివరాలను సేకరించిందని అంటున్నారు. ఆ లెక్కనే 100 శాతం కరెక్టని కాంగ్రెస్ చెప్పుకుం టోందని అంటున్నారు. అయితే స్థూలంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనారిటీ వర్గాల గణాంకాలనే బయటపెట్టింది. కులాలు, ఉపకులాల వారీగా వివరాలను మాత్రం గోప్యంగా దాచిపెట్టింది. పూర్తిస్థాయి నివేదికను వెల్లడించకపోవడం, అభ్యంతరాలను స్వీకరించకపోవడంతో సర్వే గణాంకాలకు సాధికారత లేకుండా పోయిందని పలు బిసి నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. కానీ, తాజాగా ఆ గణాంకాలనే ప్రామాణికంగా తీసుకుని స్థానిక రిజర్వేషన్లు ఖరారు చేయాలని మార్గదర్శకాలు జారీచేయడంపై చర్చ కొనసాగుతున్నది. కులగణన అంశం పూర్తిగా కేంద్రం పరిధిలోనిదేనని కేంద్రం గతంలోనే స్పష్టంచేసింది. దేశవ్యాప్తంగా చేపట్టబోయే జనాభా గణనలో కులగణనను కూడా నిర్వహించా లని ఆ కమిటీ నిర్ణయించింది. అందుకు సంబంధించి షెడ్యూల్ ను కూడా ఇప్పటికే ప్రకటించింది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 2024 ఇంటింటి సర్వే గణాంకాలను ప్రామాణికంగా తీసుకోవడం ఇప్పుడు అనేక వివాదాలకు తావిస్తున్నది. ఈ క్రమంలో యా స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ల రొటేషన్ పక్రియను సైతం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారనే ఆరోపణలొస్తున్నాయి. 2019కి ముందు ఏర్పడిన పంచాయతీలు, మండలాలు, జిల్లాలకు మాత్రమే రొటేషన్ వర్తిస్తుంది. 2019 తరువాత ఏర్పడిన నూతన పంచాయితీలు, మండలాలు, జిల్లాలకు రొటేషన్ వర్తించదు. మొదటినుంచి రోస్టర్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. రొటేషన్ ఎలా చేయాలంటే తొలుత ఎస్టీ జనరల్, మహిళలు, ఎస్సీ జనరల్, ఎస్సీ మహిళలు, బీసీ జనరల్, బీసీ మహిళలు, జనరల్ స్థానాలుగా మార్చాలి. ఈ రొటేషన్ క్రమాన్ని కూడా పాటించలేదని తెలుస్తున్నది. అంతేకాకుండా, కొన్ని స్థానాలకు 2011 జనాభాల లెక్కలను, మరికొన్ని స్థానాలకు 2024 ఇంటింటి సర్వే జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవడం కూడా గందరగోళానికి దారితీసిందని పలువురు వివరిస్తున్నారు. కొన్ని స్థానాల రిజర్వేషన్‌ను మార్పు చేయకుండా యథాతథంగా కొనసాగించారని అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ రొటేషన్ క్రమం వల్ల ఎక్కువగా బీసీలకు అన్యాయం జరిగిందనే విమర్శలున్నాయి.

# మలక్కా ప్రాంతంలో అల్పపీడనం కేంద్రీకృతం

## మరో వాయుగుండం ఏర్పడే అవకాశం

## రెండు అల్పపీడనాలతో భారీ వర్షాలకు ఛాన్స్

**విశాఖపట్నం,**

బంగాళాఖాతంలో నెలకొంటున్న పరిస్థితులు వాతావరణ నిపుణులను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఒక అల్పపీడనం కొనసాగుతుండగానే.. మరోటి ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ రెండు అల్పపీడనాలూ మనుగడ కోసం పోటీ పడనున్నాయి. రాబోయే రోజుల్లో రెండూ కలిసిపోయే అవకాశముంది. మలక్కా జలసంధి సమీపంలో ప్రస్తుతం తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ మంగళవారం నాటికి వాయుగుండంగా, గురువారంలోగా తుపానుగా బలపడుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. ఇది తుపానుగా బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంపై మరోసారి వరణుడు తన ప్రతాపం చూపనున్నాడు. ఈనెలాఖరున రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. మలక్కా జలసంధి ప్రాంతంలో తీవ్ర అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాగల 6 గంటల్లో ఇది పశ్చిమ - వాయవ్య దిశగా కదులుతూ అదే ప్రాంతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని వెల్లడించింది. ఆ తదుపరి 48 గంటల్లో దక్షిణ బంగాళాఖాతంలో తుఫానుగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే ఉపరితల ఆవర్తన ప్రభావంతో కొమోరిన్, నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక పరిసర ప్రాంతాల్లో మరో అల్పపీడనం ఇప్పటికే కేంద్రీకృతమై ఉన్నట్లు చెప్పింది. రాబోయే 24 గంటల్లో అల్పపీడనం బలపడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో శనివారం నుంచి మంగళవారం వరకు కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు... పలు చోట్ల భారీ వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని తెలిపింది. గురువారం నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తిరిగి



రావాలని అధికారులు సూచించారు. వర్షాల నేపథ్యంలో రైతులకు కూడా వాతావరణ అధికారులు కీలక సూచనలు చేశారు. మరో మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు హెచ్చరించారు. అయితే తుఫాన్ తదుపరి కదలికలపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. గత గణాంకాల ప్రకారం.. నవంబరులో ఏర్పడే తుపాన్లు చాలావరకు పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ వైపు వెళుతుంటాయి. కొన్ని మాత్రం ఏపీ, తమిళనాడు తీరాలను తాకాయి. సాధారణంగా అల్పపీడనం ఏర్పడ్డాక దాని గమనంపై దాదాపు స్పష్టత వస్తుంది. ఇప్పటివరకు దీనిపై సరైన స్పష్టత లేదని, తుపానుగా బలపడిన తర్వాతే దీని దిశ, గమనం, తీరాన్ని తాకే కేంద్రంపై అంచనాకు రాగలమని నిపుణులు తెలిపారు. కొమెరిన్ ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో మంగళవారం నైరుతి బంగాళాఖాతంలో కొమొరిన్, శ్రీలంక పరిసరాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని ఐఎండీ తెలిపింది. తర్వాత ఇది మరింత బలపడుతుందని అంచనా వేస్తోంది. వీటి ప్రభావంతో మంగళ, బుధవారాల్లో కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురవొచ్చని ఐఎండీ తెలిపింది. 29న రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు, 30న బాపట్ల, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. సముద్రం అలజడిగా మారనున్న నేపథ్యంలో గురు, శుక్రవారాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించింది. ఇప్పటికే వెళ్లిన మత్స్యకారులు గురువారం లోగా ఒడ్డుకు చేరుకోవాలని విజ్ఞప్తి చేసింది. మలక్కా జలసంధి సమీపంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం.. వాయుగుండంగా బలపడుతుందని, ఈ నెల 30 నాటికి బలహీనడపతుందని పలు వాతావరణ నమూనాలు అంచనా వేస్తున్నాయి. కొమొరిన్ ప్రాంతంలో ఏర్పడనున్న అల్పపీడనం తర్వాత బలపడుతుందని, డిసెంబరు 1 నాటికి తమిళనాడు, దక్షిణ కోస్తా మధ్యలో తీరం దాటుతుందని సూచిస్తున్నాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఎస్సీల ఎదుగుదలకు అడ్డంకిగా క్రిమిలేయర్ !

ఎస్సీలలో క్రిమిలేయర్ విధానం అమలు చేయాలని ఇటీవల పదవీ విరమణ పొందేముందు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ చేసిన సూచన సమాజానికి ఓ హెచ్చరిక లాంటిది. రాజకీయ పార్టీలు దీనిపై చర్చించాలి. పార్లమెంట్ దీనిపై చర్చించాలి. ఎందుకంటే సామాజికంగా ఎస్సీలు అంతా అభ్యున్నతి చెందాలంటే ఇది అత్యావశ్యకం. అప్పుడే ఎస్సీలంతా ఉన్నతంగా ఎదుగుతారు. లేకుంటే రిజర్వేషన్లు ఎన్నేళ్లు పెట్టినా కొందరే తన్నుకుపోతారు. ఇది అమలు కాకపోవడం వల్ల కేవలం కొందరే రిజర్వేషన్ల లబ్దిని పొందుతున్నారు. దీంతో గత 75 ఏళ్లుగా కొందరే ఉద్యోగ, రాజకీయ లబ్ది పొందుతూ వస్తున్నారు. వారి కుటుంబాలే సమాజాంలో వెలుగొందుతున్నాయి. పదవీ విరమణ పొందిన జస్టిస్ గవాయ్ దీనిని గట్టిగా సూచించి ఉంటే బాగుండేది. కేంద్రం కూడా ఎందుకో ఈ విషయంలో పట్టించుకోవడం లేదు. నిజానికి రిజర్వేషన్లను కొంతకాలం వరకే అమలు చేయాలి. ఒక కుటుంబం రిజర్వేషన్ల పొందిన తరవాత వారు ఉన్నతస్థానం చేరుకున్నాక వారిని క్రిమిలేయర్‌గా గుర్తించి, వారిని దూరం పెట్టాలి. ఉద్యోగాల్లో అయినా రాజకీయాల్లో అయినా ఇది చేసితీరాలి. ఇది లేకపోవడం వల్ల ఒకే కుటుంబానికి చెందిన వారు వారసత్వం గా రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారు. వెనకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులు, తెగల వారి మధ్యలో రాజ్యం ద్వారా ఈ రిజర్వేషన్ల విధానం సమానత్వం, ఏకరూప అభివృద్ధి సాధించ వలసి వుంది. ఇందుకు బదులుగా, రిజర్వేషన్లు పొందిన కొన్ని కులాలు, కుటుంబాలే మళ్లీ మళ్లీ పొందుతూ అసమానతలను, వెనకబడిన వారి మధ్య మరింత వెనకబడిన పరిస్థితులను సృష్టించాయి. రిజర్వేషన్ల అమలు విధానాల ప్రభావాలను సమీక్ష చెయ్యడంలో ఆయా ప్రభుత్వాలు అనుసరించిన అలక్ష్యం, అలసత్వాలు ఈ ఆంతరిక వ్యత్యాసాల పెరుగుదలకు ఉపకరించాయి. హోదాలు, జీతభత్యాలతో సహా, అన్ని రకాల సంపద అవకాశాలూ ప్రతి ఒక్కరికీ పంచాలని రాజ్యాంగం నిర్దేశిరచిన సంగతిని ఈ విద్యావంతులైన సంపన్నశ్రేణి మరువరాదు. సాంకేతిక అంశాలను, సమాజాన్ని గందరగోళంలోకి నెట్టే తప్పుడు వాదనలను, భయాలను, స్వార్థపూరిత దుష్ప్రచారాలను కొనసాగించవద్దు. ప్రతి కులానికీ, జాతికీ, తెగకూ రిజర్వేషన్లలో పంపిణీ న్యాయం జరగటానికి వీలుగా, ఉపవర్గీకరణ చేసి, హేతుబద్ధీకరించాలని నలభైఏళ్లపాటు దండోరా ఉద్యమం జరిగింది. వర్గీకరణ వ్యతిరేకవాదులు ఆటంకాలు కల్పించి, చివరకు ఓడిపోయారు. ఇలా జరక్కుండా, అత్యంత వెనకబడిన అణగారిన కుటుంబాలకు, సమూహాలకు ప్రాధాన్యతలతో కూడిన ప్రాతినిధ్య న్యాయం కల్పించడానికి ఇప్పుడు సంపన్న శ్రేణిలో చేరినవారు ప్రగతిశీల దృక్పథంతో క్రిమిలేయర్ అమలును స్వాగతించాలి. అగ్రకులాల వారిని విమర్శిస్తున్న వారు ఈ క్రిమిలేయర్ గురించి మాట్లాడడం లేదు. ముఖ్యంగా దళితుల్లో చైతన్యం రావాలి. వారే రిజర్వేషన్ను క్రమబద్ధీకరించే విషయంలో పోరాడాలి. అప్పుడే అస్సు రిజర్వేషన్లు పొందని వారికి న్యాయం జరగగలదు. ఉదాహరణకు ఓకుటుంబం తరాలుగా రిజర్వేషన్లను అనుభవిస్తోంది. వారు ఉన్నత స్థానానికి ఎదిగారు. పారిశ్రామిక వేత్తులుగా రాణిస్తున్నారు. ఇలా అనేకులు ముందు ఉన్నారు. కేవలం వీరిని ఉదాహరణగా చూపడం తప్ప వీరిగురించి వేరే ఉద్దేశ్యంతో కాదు. పన్న శ్రేణి అంటే క్రీమీలేయర్ విధానం ఎస్సీలలో ప్రవేశపెట్టడం అత్యంతావశ్యకం. జస్టిస్ గవాయ్ చేసిన సూచన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ కావాలి. ఎస్సీల్లో ఉపకులాల రిజర్వేషన్ల కోసం ఉద్యమించినట్లుగానే క్రిమిలేయర్ కోసం కూడా దళితులే ఉద్యమించాలి. ఈ డిమాండ్ చాలాకాలంగా ఉంది. అయితే విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల ద్వారా అత్యధికంగా లబ్దిపొందిన ఎస్సీలు దీనిని వ్యతిరేకిస్తున్నారు. ఇది సరికాదు. ఎస్సీ వర్గీకరణ అనుకూల ఎస్సీ మేధావులు దీనిపై చర్చించాలి. ఈ సంపన్నశ్రేణి విధానం దగ్గరికి వచ్చేసరికి, ప్రగతి నిరోధకంగా వ్యవహరిం చడం సరికాదు. ఆధిపత్య కులాల వారి సంపదలకు ఏ విధమైన పరిమితులూ విధించనప్పుడు, తమకు మాత్రం ఈ సంపన్న శ్రేణి విధానం వర్తింపజేయాలని కోర్టులు, ప్రభుత్వాలు ఆలోచించడం అన్యాయం అని కొందరు వాదిస్తున్నారు. అయితే ఇక్కడ ఎస్సీలది సమస్య ఆర్థిక సమస్య కాదు, సామాజిక సమస్య. రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాల్సిన తరుణంలో కొందరే అనుభవించడం సరికాదు. ఎస్సీల్లో కొందరు మాత్రమే రిజర్వేషన్ల ఫలాలు పొంది ఆర్థికంగా బాగుపడినప్పటికీ, కులపరంగా మిగతా వారు వేదనకు గురవుతున్నారు. ఇదో రకంగా ఎస్సీల్లో దొరతనానికి పరాకష్టగా చూడాలి. ఎస్సీలో కొందరు పెద్ద దొరలు తయారవుతున్నారు. రిజర్వేషన్ల ఫలాలతో ఎదిగిన ఈ వర్గాల్లో చాలామంది అభివృద్ధి చెందిన ఇతర కులాలతో అంటకాగుతూ, తమ వర్గాలను విస్మరిస్తున్నారు. ఈ కారణంగా 90శాతం మిగతా ఎస్సీల్లో ఇప్పటికీ ఆధిపత్య కులాల సంపన్నులతో పోటీపడలేకపోతున్నారు. రిజర్వేషన్ల ద్వారా లబ్దిపొందిన వారే మళ్లీ మళ్లీ అవకాశాలు అందుకుంటూ తమ వారికి అడ్డుగా



మారుతున్నారు. డబ్బు సంపాదనలో ముందున్న కొందరు తమ వర్గంలోని మిగతావారిని పైకి తీసుకుని రాలేకపోతున్నారు. సంపన్నశ్రేణిని గుర్తించి సరిచేయడం ద్వారానే ఈ సమస్యకు పరిష్కారం చూపగలం. అలాగే రిజర్వేషన్లు ఎల్లకాలం అనుభవించే హక్కునుంచి వీరిని దూరం చేయాల్సిందు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ ఓ కార్యక్రమంలో మాట్లాడుస్తూ రిజర్వేషన్ల దగ్గరికి వచ్చినపుడు ఒక ఐఏఎస్ అధికారి సంతతిని, ఒక పేద వ్యవసాయ కూలీ సంతతిని సమానంగా చూడరాదని అన్నారు. ఇది వాస్తవం. నిజానికి రిజర్వేషన్ల నిచ్చెనలు ఎక్కిన ఎందరో మిగతా ఎస్సీల అభ్యున్నతికి పాటుపడుతున్న దాఖలాలు లేవు. అందువల్ల క్రీమిలేయర్ విధానం అమలు జరగాలి. ఒక కుటుంబానికి ఒకటి రెండుసార్లే రిజర్వేషన్లు అమలు కావాలి. అప్పుడే ఎస్సీలు సామాజికంగా ఎదుగగలరు.

# లేబర్ కోడ్ లను రద్దు చేయకుంటే దేశవ్యాప్తంగా షట్ డౌన్

**దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి**

**అక్షర కలం, మందమర్రి నవంబర్ 25:**

దేశ అభివృద్ధికి పునాదులైన కార్మిక వర్గాన్ని కార్పొరేట్ మెట్లుగా మార్చడానికి కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ



చేస్తున్న కుట్రలో భాగమే నాలుగు లేబర్ కోడ్ లని, వెంటనే ఈ కోడ్ లను రద్దు చేయకుంటే దేశవ్యాప్తంగా కార్మిక వర్గం పనులను షట్ డౌన్ చేస్తామని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ తెలిపారు. యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఏరియాలోని సివిల్ విభాగం వద్ద సివిక్ కాంట్రాక్ట్ కార్మికులతో నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, దేశవ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు బుధవారం ఇచ్చిన నిరసన కార్యక్రమాలు, ర్యాలీలను సింగరేణిలో సైతం కాంట్రాక్టు కార్మికులందరూ ఐక్యంగా పాల్గొని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో అధికారంలోకి వచ్చినప్పటినుండి కార్మిక వర్గంపై ఒక్క వైపు, మరోవైపు దేశానికి వెన్నుముకలైన రైతులపై నల్ల చట్టాలు తెస్తూ, వారి మెడలకు ఉరి త్రాడు బిగిస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రైతులు నల్ల చట్టలపై వ్యతిరేకంగా నిలబడి, సంవత్సరం కాలం పైగా పోరాడి, ప్రధాని నరేందర్ మోడీతోనే తప్పయిందని చెప్పే విధంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. కార్పొరేట్ల ఖజానా నింపడమే కర్తవ్యంగా పనిచేస్తున్న మోడీ ప్రభుత్వం కన్ను నేడు కార్మిక వర్గంపై పడిందని, అందుకే కార్మిక వర్గాన్ని కార్పొరేట్ల ఖజానా నింపే యంత్రాలుగా మార్చడానికి లేబర్ కోడ్ లు తీసుకువచ్చిందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని, బిజెపికి కార్మిక వర్గ శక్తి చూపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎండి ఇమామ్, సతీష్, శ్రీనివాస్, సతీష్, మల్లేష్, రమేష్, ఆర్ శ్రీనివాస్, రాజు, సదానందం, సాగర్, ఎన్ రమేష్, బాలరాజు, రాజన్న లు పాల్గొన్నారు.

# కల్వకుర్తి పోలీస్ స్టేషను తనిఖీ చేసిన డిఎస్పి సాయిరెడ్డి వెంకటరెడ్డి

**కల్వకుర్తి,నవంబర్ 25,అక్షర కలంన్యూస్:**

–కల్వకుర్తి పోలీస్ స్టేషన్ను వార్షిక తనిఖీలలో భాగంగా కల్వకుర్తి డిఎస్పి సాయి రెడ్డివెంకట్ రెడ్డి తనిఖీ నిర్వహించడంజరిగింది. డీఎస్పీ కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిసరాలను పోలీస్ స్టేషన్ ను సందర్శించి,పోలీస్



సిబ్బందికిట్లను,పోలీస్ వాహనాలను తనిఖీ చేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.సిబ్బంది అందరూ ఫిజికల్ ఫిట్నెస్ ను కాపాడుకుంటూ విధులు నిర్వహించాలని సూచించడం జరిగింది,తనిఖీలలో భాగంగా పోలీస్ స్టేషన్ లోని అన్ని రికార్డులను తనిఖీ చేసి దొంగతనాలు జరగకుండా గస్తీ మంచిగా నిర్వహించాలని, త్వరితగతిన దర్యాప్తు చేసి కేసులను చేదించాలని ఎస్ఐ మాధవరెడ్డికి సూచించడం జరిగింది.సిబ్బంది గ్రీవెన్స్ లను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ నాగార్జున,ఎస్సై 2 రాజశేఖర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోహెడ డంప్ యార్డు తరలింపుకు ఆదేశాలు..

## డంప్ యార్డు తరలింపు తో తీరనున్న స్థానిక ప్రజల సమస్యలు

**మంత్రి పొన్నం ప్రభాకర్:**

హైదరాబాద్: నవంబర్ 25, ( అక్షర కలం న్యూస్): సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండల కేంద్రంలోని బాడుగుల చెరువు పక్కన ఉన్న డంపింగ్ యార్డు వల్ల ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్న అంశాలను స్థానిక ప్రజలు మంత్రి పొన్నం ప్రభాకర్ గారి దృష్టికి తీసుకురాగానే వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడారు. వెంటనే జిల్లా కలెక్టర్ డంప్ యార్డు మార్చుటకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఇట్టి ఆదేశాల ప్రకారం కోహెడ మండలంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 998 లో 2 ఎకరాల భూమిని డంప్ యార్డు కొరకు కేటాయిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. డంప్ యార్డు తరలించడం వల్ల స్థానిక ప్రజల సమస్యలు %డ% అక్కడే చెరువులో చేపల వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న మత్యకారుల కుటుంబాల సమస్యలు తీరనున్నట్లు వెల్లడించారు.

# అనారోగ్య బాధితులకు ఆర్థిక సాయం

**వలిగొండ నవంబర్ 25 అక్షరకలం**

:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కందుల బాబు,తాటికాయల సుదర్శన్ అనారోగ్యంతో బాధపడుతుండగా అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి,సమకూర్చిన పదివేల రూపాయలు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు చొప్పున మొత్తం పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కందుల శ్రీను,కందుల మహేష్, గాడిపల్లి రమేష్,కదిరేణి స్వామి,కొమ్ము రాజు,కందుల అంజయ్య,కందుల మహేష్,కదిరేణి అంజయ్య, సుంకరి నర్సింహ,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న బిజెపి ప్రభుత్వం

**అక్షర కలం, మందమర్రి నవంబర్ 25:**

కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులకు ఎంతో ఆలంబనగా, రక్షణగా, ధీమాగా ఉన్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా కుదించి కార్మిక జీవితాలతో చెలగాటమాడుతుందని సింగరేణి కోల్ మెన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, మంగళవారం ఏరియాలోని కేకే 5 గని పై నిరసన వ్యక్తం చేసి, అనంతరం గని మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ, ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానం, గ్రాట్యూటీ హక్కు, బోనస్, ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ తదితర హక్కులని హరించేలా ప్రస్తుత చట్టాలను రూపొందించారని ఆరోపించారు. అదేవిధంగా కార్మిక సంఘాలు సైతం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. 1971లో అప్పటి దేశ ప్రధాని ఇందిరాగాంధీ బ్యాంకులను, బొగ్గు గనులను, ఇతర పరిశ్రమలను జాతీయం చేసి, కోట్లాది ప్రభుత్వ ఉద్యోగాలను సృష్టిస్తే ప్రస్తుతం మోడీ ప్రభుత్వం దేశ సంపదను అధాని, అంబానీలకు కట్టబెట్టడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకుందని ఆరోపించారు. కాంట్రాక్ట్ కార్మికులకు సైతం ఉద్యోగ భద్రత లేకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ సూచన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ ప్రధాని మోడీని కలిసి సింగరేణి పరిధిలోని బొగ్గు బ్లాక్ లను సింగరేణికే ఇవ్వాలని కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వెంటనే ఈ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయకపోతే ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి సంజీవరెడ్డి మార్గదర్శకత్వంలో యూనియన్ సెక్రటరీ జనరల్ బీ జనక్ ప్రసాద్ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా ఉద్యమానికి ఐఎన్టియుసి.సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు కార్మిక లోకమంతా ఐక్యమత్యంతో కలిసికట్టుగా మోడీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా కార్యదర్శి బిక్షపతి, నాయకులు హనుమాండ్ల రాజేంద్రప్రసాద్, కృష్ణమోహన్, శ్రీనివాస్, ప్రనిష్, రమేష్ లు పాల్గొన్నారు.

# మోగిన "సర్పంచ్" ఎన్నికల నగారా

**– షెడ్యూల్ విడుదల**

**నల్లగొండ జిల్లాలో 4 డివిజన్లు, 33 మండలాలు**

**– 869 గ్రామపంచాయతీలు, 7494 వార్డులు**

**–మూడు విడతల్లో ఎన్నికలు**

**మొదటి విడతలో నల్లగొండ, చండూర్ డివిజన్లు**

**రెండో విడతలో మిర్యాలగూడ, మూడో విడుత లో దేవరకొండ డివిజన్ లో ఎన్నికలు**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**


సర్పంచ్ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. మంగళవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ను విడుదల చేసింది. మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు పేర్కొంది. మొదటి విడత పోలింగ్ వచ్చేనెల11న, రెండో విడత 14న, మూడో విడత 17న జరుగనుంది. ఓటింగ్ జరిగిన రోజునే ఓట్లను లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. షెడ్యూల్ రావడంతో మంగళవారం నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. నల్లగొండ జిల్లాలో 4 డివిజన్ లు ఉండగా 33 మండలాలు, 869 గ్రామపంచాయతీలు, 7494 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. ఇప్పటికే రిజర్వేషన్లు సైతం ఖరారు అయ్యాయి. కాగా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. అయితే ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ ప్రక్రియ జరుగనుంది. పోలింగ్ జరిగిన రోజే మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ జరుగనుంది.డిసెంబర్ 11న మొదటి విడత ఎన్నికలు, డిసెంబర్ 14న రెండో విడుత ఎన్నికలు, డిసెంబర్ 17న మూడో విడత ఎన్నికలు జరుగనున్నాయి. ఈనెల 27వ తేదీ నుంచి మొదటి దశ ఎన్నికలకు నామినేషన్లు ప్రారంభంకానున్నాయి. 30వ తేదీ నుంచి రెండో దశ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ, డిసెంబర్ 3వ తేదీ నుంచి మూడో విడత నామినేషన్ల స్వీకరణ జరుగనుంది.కాగా నల్గొండ జిల్లాలో 10,73,506 మంది గ్రామీణ ఓటర్లు ఉన్నారు. ఎన్నికలకు సంబంధించిన పూర్తి వివరాలు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్సైట్ లో పొందుపచారు.

### మూడు విడతల్లో.....

నల్లగొండ జిల్లాలో నాలుగు డివిజన్ లు ఉన్నాయి. అందులో మొదటి విడతలో నల్లగొండ, చండూర్ డివిజన్ లో డిసెంబర్ 11న ఎన్నికలు జరగనున్నాయి. ఈ డివిజన్ లో 14 మండలాలకు సంబంధించి 318 సర్పంచ్ స్థానాలకు, 2870 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఇక డిసెంబర్ 14న జరగనున్న రెండో విడతలో మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని 10 మండలాలకు సంబంధించి 282 సర్పంచ్ స్థానాలకు, 2418 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 17న జరగనున్న మూడో విడతలో దేవరకొండ డివిజన్ పరిధిలోని 9 మండలాలకు సంబంధించిన 269 సర్పంచ్ స్థానాలకు 2206 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.

### డివిజన్ లు, మండలాలు...

నల్లగొండ డివిజన్ పరిధిలో చిట్యాల, కనగల్, కట్టంగూర్, కేతేపల్లి, నకిరేకల్, నల్లగొండ, నార్కట్పల్లి, శాలిగౌరారం, తిప్పర్తి మండలాలు ఉన్నాయి. చండూరు డివిజన్ పరిధిలో చండూరు, గట్టుపల్, మర్రిగూడ, మునుగోడు, నాంపల్లి మండలాలు ఉన్నాయి. మిర్యాలగూడ డివిజన్ పరిధిలో అడవిదేవులపల్లి, అనుముల, దామరచర్ల, మాడుగులపల్లి, మిర్యాలగూడ, నిడమానూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, వేములపల్లి మండలాలు ఉన్నాయి. ఇక దేవరకొండ డివిజన్ పరిధిలో చందంపేట, చింతపల్లి, దేవరకొండ, గుడిపల్లి, డిండి, గుర్రంపోడు, కొండమల్లేపల్లి, నేరడుకొమ్ము, పెద్ద అడిశర్లపల్లి మండలాలు ఉన్నాయి. అయితే ఈ నాలుగు డివిజన్ల లో మూడు విడుతలు గా గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

**–జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నిర్లక్ష్యం వహించినా, విధులకు హాజరు కాకపోయినా సస్పెండ్ చేస్తామని హెచ్చరిక**



**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**



ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. మంగళవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికారులు ఎన్నికల నియమాలను తు. చ తప్పకుండా పాటించచాలన్నారు.ఎంపీడిఓ లు, ఎంపిఓ లు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మరోసారి అవసరమైన మౌలిక సదుపాయాలు పరిశీలించాలని చెప్పారు. ముఖ్యంగా విద్యుత్, తాగు నీరు, ర్యాంపులు, తదితర సౌకర్యాలు చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగ స్వాములైన అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులు అత్యంత బాధ్యతతో నిర్వహించాలని, ఎన్నికల విధుల్లో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించినా విధులకు హాజరు కాకపోయినా సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్. జె శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఎంపీడీవోలు, ఎంపీఓలు హాజరయ్యారు....

## 30న గోల్డ్ కప్ పోటీలకై క్రికెట్ జిల్లా జట్టు ఎంపిక



**అక్షర కలం, మందమర్రి నవంబర్ 25:**

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రికెట్ గోల్డ్ కప్ లో పాల్గొనేందుకు జిల్లా క్రికెట్ జట్టును నవంబర్ 30న జిల్లా కేంద్రంలో ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్, కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే క్రికెట్ గోల్డ్ కప్ పోటీలో పాల్గొనేందుకు జిల్లా జుట్టులో 23 సంవత్సరాల వయస్సు పైబడిన నలుగురు క్రీడాకారులు, మిగతా 12 మంది 16 నుండి 23 సంవత్సరాలు లోపు వయస్సుగల వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. నైపుణ్యం గల క్రీడాకారులు జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుండి జిల్లా కేంద్రంలో ఎంపిక చేసే కేంద్రానికి ఉదయం 9 గంటల లోపు హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు జాడి శేఖర్, అల్లం గౌతం, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ 15వ సామాజిక తనిఖీ,ప్రజావేదిక

**వలిగొండ నవంబర్ 25 అక్షరకలం:**

మండలంలోని 37 గ్రామ పంచాయతీలో జరిగిన ఉపాధి హామీ పనుల వివరాలను సామాజిక తనిఖీ బృందం అధికారులు ప్రజా వేదిక ద్వారా మంగళవారం వెల్లడించారు.మండల ప్రజా పరిషత్ కార్యక్రమంలో నిర్వహించిన 15వ ఉపాధి హామీ సామాజిక పనికి ప్రజావేదికలో 2024-25 సంవత్సరానికి గాను వివిధ రకాల పనులకు,4 కోట్ల 40 లక్షల 77 వేల 894 రూపాయలు ఖర్చు చేసినట్లు వివరించారు.అలాగే చెరువులు,కాలువలు, పూడికతీత,నర్సరీలు,పల్లె ప్రకృతి వనాలు,పనులు చేపట్టినట్లు వివరించారు. పనులకు సంబంధించి ఎస్ఆర్పి,డిఆర్పిల ఆధ్వర్యంలో తనిఖీలు చేసి నివేదికల ద్వారా వివరాలు వెల్లడించారు.మొత్తం పనుల్లో 22 వేల 162 రూపాయలు కొలతల ప్రకారం,రికార్డుల ప్రకారం తేడా జరిగినట్లు తనిఖీల్లో వెల్లడైంది.ఇందుకుగాను లెక్కల్లో తేడా ఒకరికి రావాల్సిన డబ్బులు మరొకరికి,తదితర వాటికి




సంబంధించి టెక్నికల్ అసిస్టెంట్లకు 15,268,ఈసీకి 1000,ఫీల్డ్ అసిస్టెంట్లకు 1144, పంచాయతీ కార్యదర్శులకు 4750 రూపాయలు పెనాల్టీ విధించారు.ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారి సురేష్,జిల్లా విజిలెన్స్ అధికారీ మందాడి ఉపేందర్ రెడ్డి,అంబుడ్స్ మెన్ విరమల్లు,అసిస్టెంట్ విజిలెన్స్ అధికారీ ఆదిత్య వర్ధన్,ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, ఏపిఓ పరుశు రాం,ఎస్ఆర్పి నరేందర్,ఉపాధి హామీ సిబ్బంది,పంచాయతీ సెక్రటరీలు,తదితరులు పాల్గొన్నారు.

# "సామినేని" హంతకుల అరెస్టు చేయాలని... సీపీఐ(ఎం) ధర్నా...ఉద్రిక్తత

**కలెక్టరేట్ ఎదుట పోలీసులు, కార్యకర్తల మధ్య తోపులాట**

**- సొమ్మసిల్లిన పలువురు...మూడుగంటల పాటు ఆందోళన**

**- న్యాయం చేయాలని పాతర్లపాడు మహిళల నినాదాలు**

**- కలెక్టర్ బయటకు రావాలంటూ అఖిలపక్షాల నేతల డిమాండ్**

**రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మారకముందే నిందితుల అరెస్టు చేయాలి:**

**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, సీపీఐ, బీఆర్ఎస్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేతల డిమాండ్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, చింతకాని మండలం పాతర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్యా నేరస్తులను వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ వద్ద మంగళవారం చేపట్టిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసులు, నిరసనకారుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో పలువురు సొమ్మసిల్లి పడిపోయారు. మూడుగంటలకు పైగా ఈ ధర్నా ఏకబికిన సాగింది. ఈ ధర్నాకు బీఆర్ఎస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలు సైతం మద్దతు ప్రకటించాయి. హత్య జరిగి 26 రోజులవుతున్నా హంతకులను పట్టుకోవటంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నాకు తరలివచ్చారు. రామారావు స్వగ్రామం పాతర్లపాడు నుంచి గ్రామస్తులు భారీగా హాజరయ్యారు. హంతకులను వెంటనే అరెస్టు చేసి తమ గ్రామ మాజీ సర్పంచ్ రామారావు కుటుంబంతో పాటు తమ గ్రామస్తులకు న్యాయం చేయాలని మహిళలు డిమాండ్ చేశారు. ఉపముఖ్యమంత్రి మల్లు భటి విక్రమార్క, ఆయన సతీమణి నందినికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉన్న నేటి రోజుల్లోనూ పోలీసులు, ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ పోలీసు కమిషనర్‌కు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు.

**-పోలీసుల భారీ మోహరింపుతో ఉద్రిక్తత**

కలెక్టరేట్ వద్ద ధర్నా విషయం తెలిసి పోలీసులను భారీగా మోహరించారు. నగరంలోని నాలుగు పోలీసుస్టేషన్‌లతో పాటు జిల్లా కేంద్రానికి సమీపంలోని రఘునాథపాలెం, తిరుమలాయపాలెం, ఖమ్మంరూరల్, చింతకాని, కొణిజర్ల, ముదిగొండ తదితర ప్రాంతాల నుంచి పోలీసులను భారీగా రప్పించారు. బారికేడ్‌లు అడ్డుగా పెట్టి కలెక్టరేట్‌లోకి ఎవరూ లేకుండా బందోబస్తు చేపట్టారు. నాయకులు శాంతియుతంగా ధర్నా చేపట్టాలని ముందు నుంచే సూచించటంతో కార్యకర్తలు సమయమనం పాటించారు. కలెక్టర్‌కు తమ సమస్య వివరించాలని అఖిలపక్ష నేతలు కదిలిన సమయంలో పోలీసులు ఒక్కసారిగా హడావుడి మొదలుపెట్టారు. దాంతో నిరసనకారుల్లో ఆందోళన మొదల్కె అడ్డుగా ఉన్న బారికేడ్‌లు,



పోలీసు వలయాన్ని ఛేదించుకుని కలెక్టరేట్ గేట్ల వరకూ వెళ్లారు. లోనికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. నాయకులు కూడా సమయమనం పాటించాలని కోరటంతో గేటు ఎదుటే బైఠాయించి నినాదాలు చేయటం, కళాకారులతో గొంతు కలిపి రామారావుతో పాటు ఎర్రజెండా అమరుల త్యాగాలను స్మరిస్తూ గీతాలాపన చేశారు. ఉదయం 11.30 గంటలకు మొదల్కెన ధర్నా మధ్యాహ్నం 2.45 గంటల వరకూ సాగింది.

**అధికారపార్టీకి పోలీసుల గులాంగిరీ: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ**

అధికారపార్టీకి పోలీసులు గులాంగిరీ చేస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ధ్వజమెత్తారు. సీపీఐ(ఎం) నాయకున్ని హత్యచేస్తే ఆ పార్టీ నాయకులు అడక్కపోతే ఎవరడుగుతారని పోలీసు కమిషనర్ సునీల్‌దత్‌ను ప్రశ్నించారు. ఇదీ ముమ్మాటికీ రాజకీయ హత్య అంటే భయపెట్టే రీతిలో ఖమ్మం సీపీ వ్యవహారం ఉందన్నారు. రామారావుది పూర్తిగా రాజకీయ హత్య, కాంగ్రెస్ పార్టీ చేసిన హత్య ఇదని పునరుద్ఘాటించారు. సీపీ కాంగ్రెస్ పార్టీ నాయకునిలా వ్యవహరిస్తున్నారన్నారు. కలెక్టర్, సీపీ ఇలానే స్పందించకుండా...నిందితులను అరెస్టు చేయకుండా ఉంటే దీనిని రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మలుచుతామని హెచ్చరించారు. పోలీసులు ఇలా పక్షపాతంగా...నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టం పట్ల గౌరవం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. చట్టప్రకారం నిందితులను అరెస్టు చేయాలని కోరుతున్నాం...ప్రజలనుకుంటే శిక్షించలేరా? అని నిలదీశారు. రామారావు కుటుంబానికి న్యాయం జరిగే వరకూ సీపీని, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

**హాస్యాస్పదంగా పోలీసు విచారణ: పోతినేని సుదర్శన్‌రావు**

పోలీసు విచారణ అత్యంత హాస్యాస్పదంగా సాగుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. హంతకులను పట్టుకునే దిశగా కాకుండా పక్కదారి పట్టించే రీతిలో విచారణ సాగుతోందన్నారు. పోలీసులపై మల్లు భట్టివిక్రమార్క, ఆయన భార్య నందిని ఒత్తిడి పనిచేస్తోందన్నారు. మధిర నియోజకవర్గంలో జరుగుతున్న దురాఘతాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టిసారించాలని కోరారు. ఖబడ్దార్ భట్టి...ఈ హత్యకు ఆయనే బాధ్యత వహించాలి...లేనిపక్షంలో ఇది




మరింత ఉధృతరూపం దాల్చుతుందని హెచ్చరించారు. హంతకుల పట్టుకునే వరకూ ఆందోళనలు సాగుతాయని పేర్కొన్నారు.

**ఇదీ రాజకీయ హత్యే : సీపీఐ, బీఆర్ఎస్, న్యూడెమోక్రసీ నేతలు**

సామినేని రామారావుది ముమ్మాటికీ రాజకీయ హత్యేనని, హత్యకేసులో నిందితులను తేల్చటంలో పోలీసుల వైఫల్యం కనిపిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. పోలీసులు ఈ కేసును సీరియస్‌గా తీసుకుని, హంతకులను శిక్షించకపోతే శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రామారావు హంతకులు ఇండ్లలో ఉంటే మనం ఆందోళనలు చేయాల్సి వస్తుందంటే ప్రభుత్వ యంత్రాంగం తీరు ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమలరాజ్ పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందన్నారు. నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్న భట్టి తీరును తప్పుబట్టారు. దర్యాప్తు సక్రమ పద్ధతిలో సాగట్లేదని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ ఆరోపించారు. కేసు విచారణలో పోలీసుశాఖ కట్టకథలు అల్లుతోందన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, మాదినేని రమేశ్, బంతు రాంబాబు, బండి పద్మ, మధిర, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శులు మడుపల్లి గోపాలరావు, శీలం వెంకట్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఖమర్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, ఎం.సుబ్బారావు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, సామినేని రామారావు సతీమణి స్వరాజ్యం, కుమారుడు విజయ్, చింతకాని మండల కార్యదర్శి రాచబంటి రాము, నాయకులు జానకిరామయ్య తదితరులు పాల్గన్నారు.

## మోగిన గ్రామ పంచాయతీ ఎన్నికల నగార

**అక్షరకలం - చండూర్**

గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ విడుదల చేశారు. మూడు దఫాలలో డిసెంబర్ 11, 14, 17 పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు పోలింగ్ ఉంటుందని, అదే రోజు 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభిస్తామని అన్నారు. ఈ నెల 27 నుండి తొలివిడత ఎన్నికలకు




నామినేషన్ స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఈరోజు నుండే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి దఫా ఎన్నికలు నల్లగొండ చండూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 13 మండలాల్లో జరగనున్నాయి. అందులో భాగంగా నల్గొండ డివిజన్ లోని నల్గొండ రూరల్, తిప్పర్తి, కనగల్, చిట్యాల, నార్కట్పల్లి, కట్టంగూర్, నకిరేకల్, కేతపల్లి. చండూరు డివిజన్ పరిధిలోని చండూరు రూరల్, మునుగోడు, గట్టుప్పల్, మర్రిగూడ, నాంపల్లి మండలాలు ఉన్నాయి.

## నేడు ఆవోప నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహెూత్సవం

**కల్వకుర్తి,నవంబర్ 25,అక్షరకలం:-కల్వకుర్తి**

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం ఆవరణంలో బుధవారం సాయంత్రం 6 గంటలకు ఆవోప నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని నూతన అధ్యక్షుడు కల్మిచర్ల రాఘవేంద్రర్, ప్రధాన కార్యదర్శి యాద శోభన్ బాబు, కోశాధికారి కల్వ ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పాల్గొంటారు అని ఆర్యవైశ్య మహాసభ సంఘం అనుబంధ సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రమాణ స్వీకార కార్యక్రమం విజయవంతం చేయాలని నూతన కమిటీ సభ్యులు కోరారు.

## ఈశాన్య రాష్ట్రాల పురోగతిలో భాగస్వామ్యం :

**కీలక రంగాల్లో కలిసి పని చేసేలా కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్**

**"తెలంగాణ - నార్త్ ఈస్ట్ కనెక్ట్(ఫేజ్ -2)" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు:**

**హైదరాబాద్: నవంబర్ 25, ( అక్షర కలం ):**

ఆశాజనక వృద్ధి కేంద్రాలుగా మారుతున్న ఈశాన్య రాష్ట్రాల పురోగతిలో భాగస్వామ్యం అయ్యేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. డిజిటల్ కనెక్టివిటీ, ఎంటర్ప్రెన్యూర్షిప్, టెక్నాలజీ, స్కిల్ డెవలప్ మెంట్, లైఫ్ సైన్సెస్, బయో ఇన్నోవేషన్, రూరల్ గ్రోత్ తదితర రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యానికి సమగ్ర రోడ్ మ్యాప్ ను రూపొందిస్తామన్నారు. మంగళవారం రాజ్ భవన్ లో నిర్వహించిన "తెలంగాణ - నార్త్ ఈస్ట్ కనెక్ట్(ఫేజ్ -2)" ప్రారంభోత్సవంలో ఆయన విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ప్రాంతం, రాష్ట్రంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరినీ అక్కున చేర్చుకునే గొప్ప మనస్సు తెలంగాణ ప్రజలది అని వివరించారు. కనెక్టివిటీ, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లాంటి సవాళ్లను సైతం అధిగమించి డిజిటల్ అక్షరాస్యత, ఐటీ స్కిల్లింగ్, ఫిన్ టెక్, డిజిటల్ సర్వీస్ లను ఈశాన్య రాష్ట్రాలు అందిపుచ్చుకుంటున్నాయన్నారు. భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, భావితరాల అవసరాలకు అనుగుణంగా నిర్మించాలన్నదే




తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. ఆ దిశగా రేపటి తెలంగాణ కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ యూనివర్సిటీ, ఏఐ సిటీ, దేశంలోనే తొలి ఏఐ ఆధారిత డేటా ఎక్స్ ఛేంజ్, ఏఐ ఇంటిగ్రేటెడ్ అకడమిక్ కరిక్యులం... కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను గ్లోబల్ హబ్ గా మార్చుతాయన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో స్టార్టప్ లను ప్రోత్సహించేందుకు టీ హబ్ తరహాలోనే "వన్ బయో" పేరిట ప్రత్యేక ఇంక్యుబేషన్ కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. 2047 నాటికి "భారత్" సూపర్ పవర్ గా మారాలంటే దేశంలోని ప్రతి ప్రాంతం ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. కలిసి ఎదగాలన్నదే తమ ప్రభుత్వ అభిమతమన్నారు. రాబోయే రోజుల్లో నార్త్ ఈస్ట్ తెలంగాణ టెక్ కారిడార్, జాయింట్ ఇన్నోవేషన్ ల్యాబ్స్, బయో ఇంక్యూబేటర్స్ క్రియేటివ్ టెక్ స్టూడియోలు, గ్రీన్ ఎనర్జీ కొలాబరేషన్స్ తదితర అంశాల్లో ఈశాన్య రాష్ట్రాలతో కలిసి పనిచేస్తామన్నారు.

# చెక్ డ్యామ్ కూల్చివేత ఇసుక మాఫియా పనే

## బీసీ రిజర్వేషన్లు కల్పించడంలో మోసం చేసిన ప్రభుత్వాలు

### – మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య

**కల్వకుర్తి,నవంబర్,25,అక్షరకలం:–**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పిస్తామని ప్రభుత్వం మోసం చేసిందని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు.తీరా కొండనాలుకకు మందేసి, ఉన్న నాలుకను ఊడగొట్టిన చందంగా బీసీ రిజర్వేషన్ల పరిస్థితి ఉందని అన్నారు. కల్వకుర్తిలో మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీలు ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను నిట్టనిల వున మోసం చేశాయని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య దుయ్యబట్టారు.జీవో నెంబర్ 9 ద్వారా బీసీలను ఆశల పల్లకిలో ఊరేగించి,జీవో నెంబర్ 46 ద్వార బీసీలను నట్టేట ముంచడంతో పాటు అసలు రిజర్వేషన్ కు ఎసరు వచ్చిందన్నారు. 2024 జనాభా లెక్కల ప్రకారం,గత ప్రభుత్వం మాదిరిగానే రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రభుత్వం 23 శాతం బీసీలకు,2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీలకు 15 శా తం, ఎస్టీలకు 12 శాతం, మిగిలిన శాతం మహిళ,జనరల్ కు కేటాయించడం జరిగిందని చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 460 గ్రామ పంచాయతీలు ఉండగా,133 ఎస్టీలకు,86 ఎస్సీలకు, బీసీలకు 61, జనరల్ కు 181 స్థానాలు కేటాయించడం జరిగిందన్నారు. సగ భాగం ఉన్న బీసీలకు నాగర్ కర్నూల్లో 61 సర్పంచ్ స్థానాలు కల్పించడం ఏంటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే కల్వకుర్తి నియోజకవర్గంలో 158 సర్పంచ్ స్థానాలకు గాను బీసీలకు 20 స్థానాలు కల్పించడం విడ్డూరంగా ఉందన్నారు.42 శాతం రిజర్వేషన్లు తుంగలో తొక్కి, పాత రిజర్వేషన్ 23 శాతం అని చెప్పి ఇవ్వకుండ,13 శాతానికి కుదించడం ఏంటని ఆయనప్రశ్నించారు.జనాభాలో సగభాగమైన బీసీలను ఆ నగదొక్కే కుట్ర నడుస్తుందని, ఇందుకు నిదర్శణం ఈ రిజర్వేషన్లు అని ఆయన అన్నారు. డెడికేషన్ కమిషన్ ప్రకారం రిజర్వేషన్లు కల్పించామని చెపుతున్న ప్రభుత్వం ఈ రిజర్వేషన్లపై ఉన్న అనుమానాన్ని నివృత్తి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అనంతరం ఆయన ప్రభుత్వానికి పలు ప్రశ్నలను సందించారు. 42 శాతం బీసీ లకు రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన మ్యానిపేస్టోను ఎందుకు అమలు పర్చలేదని, చట్ట బద్దత కల్పించ కుండ జీవో నెంబర్ 9 ఎందుకు తీసుకొచ్చిరని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకెళ్లాలేదని, పార్లమెంట్లో 42 శాతం బీసీబిల్లు అమలుపై ఎందుకు చర్చించలేదని, రాజ్యాంగం సవరించి, 9 షెడ్యూల్లో బీసీ బిల్లును ఎం దుకు చేర్చలేదని, లోక్సస భలో ప్రయివేట్ మెంబర్ బిల్లు ఎందుకు ప్రవేశపెట్టలేదని ఆయన పలు ప్రశ్నలను ప్రభుత్వాలకు సందించారు. బీసీల పట్ల ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహారిస్తున్నాయని, ఇందుకు నిదర్శణం బీసీ నాయకత్వం ప్రభుత్వాలు ఇచ్చిన పదువులు తీసుకొని కాలయాపన చేస్తూ, బీసీలను మోసం చేస్తున్నాయని ఎముక జంగయ్య ధ్వజమెత్తారు. ఇలాగే ఉంటే భవిష్యత్లో బీసీల బ్రతుకు అంధకారమైవుతోందని, ఈ విషయాన్ని బీసీ మేధావులు,నాయకులు, బీసీలు గుర్తించాలన్నారు.

## హనుమాన్ ఇరుముడి మహెూత్సవం

### – ధర్మమే జీవితం–మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

### – సత్యానుసరణే ధర్మం– దశరథ్ నాయక్



**కల్వకుర్తి,నవంబర్,25,అక్షర కలం:–**

కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో మద్దిమడుగు జయరాం స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ స్వాముల ఇరుముడి కార్యక్రమం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఎల్‌హెచ్‌పిహెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. శ్రీరామచంద్రుడి ఆజ్ఞాకారి, శక్తివంతుడైన భక్తశిరోమణి హనుమంతుడిని స్మరించుకోవడం మనుష్యుడిని ధర్మమార్గంలో నడిపిస్తుందని అన్నారు. హనుమాన్ మాల ధరించడం కేవలం ఆచారమే కాక, భక్తి–నిబద్ధతలకు ప్రతీక అని పేర్కొన్నారు. హనుమంతుడికి శ్రీరాముడే ఒక్క ధ్యాసగా ఉన్నట్లే, మాల వేసిన ప్రతి భక్తుడూ పరమ భక్తి భావంతో నడుచుకోవాలనిసూచించారు.మండల ప్రజలు ప్రతిరోజూ భక్తి,సేవాభావంతో జీవించాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వీరయ్య, మాజీ ఎంపిటిసి మంజుల, చంద్రమౌళి,మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, నాయకులు కృష్ణయ్య, శ్రీనివాస్, రాజా గోపాల్, కళ్యాణ్, అయ్యప్ప స్వాములు,ఆంజనేయ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## మోగిన స్థానిక ఎన్నికల నగారా

### మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ

### డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్

### అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడి

**హైదరాబాద్, అక్షర కలం:–**

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకునోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వివరాలు వెల్లడించారు. మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు చెప్పారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ నేటి నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాం. కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే విధించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారు. 4,200 సర్పంచ్ స్థానాలకు,



37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు నిర్వహిస్తాం అని ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. గురువారం నుంచి తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు పోలింగ్ జరగనుండగా.. మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు.









### గుంపుల వద్ద డ్యామ్‌ను పరిశీలించిన హరీష్ రావు

### పెద్దపల్లి,

### కెసిఆర్ హయాంలో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి

**అక్షరకలం ప్రతినిధి**

మల్లన్న సాగర్ ఎవరు కట్టారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల వద్ద పేల్చిన చెక్ డ్యామ్‌ను పార్టీ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, దాసరి మనోహర్ రెడ్డి, రసమయి బాలకిషన్, నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యామ్‌ను కూల్చివేసింది కాంగ్రెస్ నేతలేనన్నారు. కాంగ్రెస్ హయంలో చెరువులు, చెక్ డ్యామ్‌ల పేల్చివేత నిత్య చర్యగా మారిందన్నారు. గతంలో పెద్దపల్లి భోజన్న పేట వద్ద హుస్సేన్ మియావాగుపై కూడా చెక్ డ్యామ్ పేల్చివేశారని ఆరోపించారు. గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూడా కులలేదని.. పేల్చారని ఇక్కడి రైతులే చెప్తున్నారన్నారు. ఇసుక మాఫియానే కూల్చివేసిందని, కాంగ్రెస్ పాలనలో వేల కొద్ది లారీల్లో ఇసుక తరలిస్తున్నారన్నారు. రాత్రికి రాత్రి చెక్ డ్యామ్ పేల్చేశారని.. భోజన్నపేటలో హుస్సేన్ మియావాగుపై చెక్ డ్యామ్ పేల్చివేస్తుంటే రైతులే పట్టుకున్నారన్నారు. అప్పుడు రైతులే కేసులు పెట్టారని.. పోలీసులు ఇప్పటివరకు దోషులను పట్టుకోలేదని ఆరోపించారు. తాజాగా మరో చెక్ డ్యామ్ పేల్చారని.. అప్పుడే పోలీసులు దోషులను శిక్షిస్తే.. ఈ రోజు గుంపుల చెక్ డ్యామ్‌కు ఈ పరిస్థితి రాకుండేదన్నారు. ఈరోజు వరకు పోలీసులు వాళ్లను పట్టుకోలేదని.. మూడు రోజులు అయిన ఇక్కడి పేల్చవేత దోషులను పోలీసులు పట్టుకోలేకపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లను కాపాడుతుందని.. ఆనాడు గుండాలను అరెస్ట్ చేస్తే ఈ రోజు ఇక్కడి చెక్ డ్యామ్ పేల్చకపోయేవాళ్లని.. హైదరాబాద్‌లో ఇండ్లు, ఇక్కడ చెరువులు, చెక్ డ్యామ్‌లు కూలగొడుతున్నార న్నారు. కేసీఆర్ కట్టుడు.. కాంగ్రెసోళ్ల కూలగొట్టుడని.. మానేరు నది మీద చెక్ డ్యామ్‌లు కట్టి సస్యశ్యామలం చేశామన్నారు. పొంగులేటి శ్రీనివాస్‌కు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ కట్టిందని.. చర్యలు తీసుకోవాలంటే పొంగులేటిపై తీసుకోవాలన్నారు. రాఘవ కంపెనీని బ్లాక్ చేయాలన్నారు. పొంగులేటి నుంచి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 6 లక్షల ఎకరాలు నీళ్లు ఇస్తామని ఉత్తమ్ కుమార్ చెప్పిండని.. ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. కమిషన్ల పేరిట కాలయాపన చేస్తున్నారని.. రెండేళ్లు అయిన కాళేశ్వరం రిపేర్ చేయడం లేదని.. కాళేశ్వరం కింద ఉన్న కాలువలు తవ్వడం లేదన్నారు. కాలువలు తవ్వితే కేసీఆర్‌కు పేరు వస్తుందని రైతును గోసపెడుతున్నారన్నారు. కాళేశ్వరం కూలిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని.. మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్‌కు తీసుకుపోతున్న నీళ్లు కాళేశ్వరంవికావా అంటూ ప్రశ్నించారు. ఈ బ్లాస్టింగ్స్ చూస్తే కాళేశ్వరం కూడా పేల్చారని అనుమానం వస్తుందన్నారు. పెద్దపల్లిలో జిలిటెన్ స్టిక్స్‌తో కాంగ్రెస్ నాయకులు రెడ్ హ్యాండెడ్‌గా దొరికారని.. ఇసుక మాఫియాతో రూ.24 కోట్లు రికవరీ చేయాలన్నారు. ఎండాకాలం లోపే చెక్ డ్యామ్ నిర్మించాలని.. ఇసుక మాఫియాలో మంత్రుల వాటా ఉందని.. రాత్రిపూట పెద్దశబ్దం వినపడిందని అని మత్స్యకారులు చెప్తున్నారన్నారు. లక్ష క్యూసెక్కుల వరద వస్తే కూడా ఈ చెక్ డ్యామ్ చెక్కు చెదరలేదన్నారు. కూలితే రాత్రే ఎందుకు కూలింది? కూలలేదు కూల్చారు అంటూ ఆరోపించారు. కాంగ్రెస్‌కు రైతుల కన్నా ఇసుక మాఫియా ముఖ్యమన్నారు. టెర్రరిస్టులు కూడా ఇలాంటి పనులు చేయరని, టెర్రరిస్టులకు మించిపోయారని.. ఇసుక మాఫియా దోషులను శిక్షించకుంటే రాష్ట్రంలో మరిన్ని చెక్ డ్యామ్‌లు పేలుస్తారన్నారు. కేసీఆర్‌పై కోపంతో రాష్ట్ర రైతుల నోట్లో మట్టికొడుతున్నారని.. కాళేశ్వరం కూలిందని రేవంత్‌రెడ్డి అంటున్నాడని.. కాళేశ్వరంలో భాగంగా కట్టిన మల్లన్న సాగర్ నుంచి రూ.8వేల కోట్లతో హైదరాబాద్‌కు పైపులైన్ వేస్తా అంటున్నాడన్న హరీశ్‌రావు.. మల్లన్న సాగర్ ఎవరు కట్టారు నీ తాత కట్టిండా..? కేసీఆర్ కాదా? అంటూ ప్రశ్నించారు. ఇసుక మాఫియాపై ఉన్నత స్థాయి విచారణ జరగాల్సిందేనన్నారు. నిందితులు ఎవరైనా వారి నుంచి రూ.24కోట్లు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

## బీసీల పట్ల కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా దిష్టిబొమ్మ దహనం

**మందమర్రి/ చెన్నూరు నవంబర్ 25 అక్షర కలం ప్రతినిధి:–**

మందమర్రి పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఉదారి చంద్రమోహన్ గౌడ్ ఆదేశాల మేరకు పట్టణాధ్యక్షుడు సకినాల శంకర్ సారథ్యంలో, అంబేద్కర్ చౌక్ వద్ద మంగళవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరికి నిరసనగా మందమర్రి పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ మాట్లాడుతూ.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం పిలుపుమేరకు కేంద్ర రాష్ట్ర దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించమని, నాటి నుండి నేటి వరకు బీసీలకు అన్యాయం జరుగుతూనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు నిలబెట్టుకోలేకపోతుందని, కేంద్ర ప్రభుత్వం కుంటి సాకులు చెబుతూ బీసీలకు అన్యాయం చేస్తున్నాయని దుయ్యబట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని, బీసీలకు వ్యతిరేకంగా ఇచ్చిన జీవో 46ను వెంటనే రద్దు చేయాలని, జరగబోయే స్థానిక ఎన్నికలలో బీసీలకు తగిన స్థానాలు కల్పించాలని, లేనిపక్షంలో బీసీల పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు గంగరాజుల రామచందర్, ముఖ్య సలహాదారుడు రామసాని శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుగోపాలరావు, వైస్ ప్రెసిడెంట్ దేవులపల్లి ప్రభాకర్, పారుపల్లి శివరామకృష్ణ, ఒద్దం సాగర్, ఏదులాపురం రాజు, మడ్డి వేణుగోపాల్, ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్ల సారంగపాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు జమాల్పురి నర్సోజి, మునిశెట్టి సత్యనారాయణ, మాదగొని శంకర్, పోలు కుమారస్వామి, చింతల రమేష్, చింత నిప్పుల మహేందర్, ఎండి. హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళల అభివృద్ధే - సమాజ అభివృద్ధి..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 25:**

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీ పథకంలో భాగంగా మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మండలాల తహశీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళల అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తుందని, ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మందమర్రి మండలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుతో పాటు మిగతా ప్రాంతాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దండేపల్లి మండలంలో మహిళల నిర్వహణలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో వరి



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. అనంతరం మంచిర్యాల నియోజకవర్గంలోని 1 వేయి 618 స్వయం సహాయక సంఘాలకు 1 కోటి 43 లక్షల 61 వేల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు, ు పాల్గొన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

# వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు




**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 25:**


ప్రభుత్వం మహిళల సంక్షేమం దృష్ట్యా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీలేని రుణాల పథకం మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గ పరిధిలో గల జైపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో చెన్నూరు నియోజకవర్గంలోని మండలాల తహశీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల రాజస్వ మండల అధికారి మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళల సంక్షేమానికి, అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ, వ్యాపార రంగాలలో రాణించే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వనజా రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మహిళ సంఘం ప్రతినిధి మాలతి, మహిళా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

### బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 25:**

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీలో భాగంగా మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, మండలాల తహశీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి నినాదంతో వ్యాపార రంగంలో మహిళలను ప్రోత్సహిస్తూ, వ్యాపారాల నిర్వహణకు అవసరమైన ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, ఆరోగ్యంగా




బలంగా ఉండాలని, ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో మహిళ ఆర్థిక ప్రగతిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందిస్తుందని తెలిపారు. మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళను కుటుంబ పెద్దగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోళ్ళ పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్ ఇతర వ్యాపార రంగాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేయడం జరిగిందని, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని 2 వేల 671 స్వయం సహాయక సంఘాలకు 2 కోట్ల 31 లక్షల 12 వేల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ గా బి రాజన్న బాధ్యతల స్వీకరణ

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 25:**

టిజిఎన్ పిడిసిఎల్ జిల్లా ఎస్ఈగా నియమితులైన బి రాజన్న బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవనం సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



# బీసీలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్

### – వాగ్దానాలు పెద్దవి చర్యలు చిన్నవి
### – రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ



**కల్వకుర్తి, నవంబర్ 25,అక్షరకలం:**

–ఎన్నికల సమయంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి, కామరెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి,బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడుతమ వాగ్దానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గంలో రెండుసార్లు తీర్మానం చేసి కూడా, బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పి,ఇప్పుడు బీసీలను రాజకీయంగా అణగదొక్కే ఉద్దేశంతో కొత్త జీవోను తీసుకొచ్చిందని ఆయన మండిపడ్డారు.సమావేశంలో పాల్గొన్న నాయకులు రాష్ట్ర ప్రభుత్వ తాజా నిర్ణయాన్ని తీవ్రంగావ్యతిరేకించారు.ప్రభుత్వం జారీ చేసిన జీవో 46 ద్వారా బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి తగ్గించిన నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి.. ఎస్సై సాయి ప్రతాప్

**అక్షర కలం హాలియా ః**




విద్యార్థులు విద్యతోపాటు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని హాలియా ఎస్ ఐ సాయి ప్రశాంత్ అన్నారు.మంగళవారం 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా పెద్దపల్లిలో జరగబోయే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు నల్లగొండ జట్టుకు ఎంపికైన స్థానిక ఆకాంక్ష ఉన్నత పాఠశాల విద్యార్థి యోగేందర్ నాయక్ ను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.అలాగే రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు లు,ఉపాధ్యాయులు అభినందించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, మహమ్మద్ కరీం,వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**అక్షర కలం/ మధిర:**

మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మధిర పట్టణం దెందుకూరి రోడ్ లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు మంగళవారం నిర్వహించిన మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. మధిర నియోజక వర్గం సంబంధించి 4782 మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళలు ప్రాధాన్యతగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఇందిరాగాంధీ జయంతి నాడు ప్రారంభించి 4 రోజులలో దాదాపు 4 లక్షల చీరల పంపిణీ పూర్తి చేశామని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 60 కోట్ల రూపాయలను మహిళా సంఘాలకు వడ్డి లేని రుణం పథకం క్రింద పంపిణీ చేశామని అన్నారు. నేడు జిల్లా వ్యాప్తంగా 19 వేల 670 ఎస్.హెచ్.జి. లకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణికి ఏర్పాటు చేశామని తెలిపారు. మధిర నియోజకవర్గ పరిధిలో ఇందిరా మహిళా డెయిరీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 250 పాడి పశువులు పంపిణీ చేశామని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ క్రింద పాడి పశువుల పంపిణీ రెండవ విడత త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. బోనకల్ మండలంలో కోటి 75 లక్షలతో 9 ఎకరాల విస్తీర్ణంలో పాల ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. 2 కోట్ల వ్యయంతో 2 మెగా వాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు.మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించి ఉచితంగా బస్సు



ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకున్నట్లు, రాష్ట్రానికి ఆదర్శంగా మధిర నియోజకవర్గ మహిళలు ఎదగాలని కలెక్టర్ సూచించారు.అనంతరం మధిర నియోజకవర్గంలోని మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీసీఇవో దీక్షారైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, మధిర మండల తహసీల్దారు రాంబాబు, మధిర మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహారావు, ఆత్మా కమిటి చైర్మెన్ కర్నాటి కోటేశ్వరరావు, ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్, చావా రామకృష్ణ రావు, సూరం కిషోర్, రామకోటేశ్వరరావు, మండల సమాఖ్య సభ్యులు, మహిళలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి...

### నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి పిలుపు ..




**అక్షర కలం నాగార్జునసాగర్**

నాగార్జునసాగర్ నవంబర్ 25 సూర్య న్యూస్. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మహిళలు అండగా ఉండి సత్తా చాటాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నల్గొండ జిల్లా హాలియా పట్టణంలోని చైతన్య ఫంక్షన్ హాల్ లో జరిగిన మహిళా సంఘాలకు వడ్డీ రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మహిళలు చూపిన ఆదరాభిమానమే కారణమన్నారు. మహిళలకు గౌరవం ఉండే విధంగా రాష్ట్రంలో కోటి మంది మహిళలకు నాణ్యమైన చీరలను పంపిణీ చేశామన్నారు. కేవలం మహిళా సంఘాలకే కాకుండా ప్రతి మహిళకు ఇంద్ర శక్తి చీరలను పంపిణీ చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందన్నారు వడ్డీ లేని రుణాల పంపిణీలో భాగంగా మహిళలకు పెద్ద పీట వేస్తామని కేవలం ఓట్ల కోసం కాకుండా బలోపేతం చేసేందుకుగాను మహిళా శక్తి పెట్రోల్ పంపులు సోలార్ యూనిఫామ్ స్టిచ్చింగ్ ఐకెపి సెంటర్లు, నిర్వహించే విధంగా వారి అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. జిల్లాలో రూ 13 కోట్ల 16 లక్షల మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తుందని రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా అత్యధిక రుణమాఫీ పొందిన రికార్డును సాధించిందన్నారు. గత కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో మహిళా సంఘాలను పట్టించుకున్న పాపను పోలేదన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి , నిర్మలూర్ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి , మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ యాదవ్ , మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్ , మాజీ జెడ్పిటిసి రామేశ్వరి ,మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతలచెరువు రంగమ్మ , బ్లాక్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ నాయక్ ,మాజీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్ర రెడ్డి ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భానుచందర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను చెల్లించాలని గుత్తా సుఖేందర్ రెడ్డి కి వినతి

### బిల్లులు విడుదల కోసం ఆర్థిక శాఖ మంత్రికి లేఖ రాసిన గుత్త




**అక్షర కలం : చిట్యాల (నవంబర్ 25)**

నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు, అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం గత ప్రభుత్వ హాయంలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు అయ్యేలా కృషి చేయాలని కోరుతూ చిట్యాల మండలానికి చెందిన కాంట్రాక్టర్లు మంగళవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను ఆయన విని వెంటనే సంబంధిత రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు లేఖ ద్వారా తెలియజేశారు. ఎన్నో రోజులుగా పనులు పూర్తి చేసి బిల్లులు రాక ఇబ్బందుల్లో ఉన్న కాంట్రాక్టర్లకు బిల్లులను మంజూరు చేసి వారిని ఆదుకోవాలని ఆయన కోరారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా

**నకిరేకల్ నియోజకవర్గం: అక్షర కలం,( నవంబర్ 25)**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజున నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి లో భారీ ధర్నా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని, అది కాకుండా ఎలక్షన్లకు పోతే రాష్ట్రాన్ని అగ్నిగుండం చేసి పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు. 79 ఏళ్ల స్వతంత్ర తెలంగాణలో బీసీలకు ఈ రాష్ట్రంలో స్వతంత్రం రాలేదని, ఇంతవరకు ముఖ్యమంత్రిలు కాలేదని, సరైన స్థానంలో ఎమ్మెల్యేలు, మంత్రులు కాలేదని అన్నారు. ఇప్పుడు సర్పంచులు అయితే గిట్ల ఓరుస్తలేదంటే ఈ రాజ్యం అడవిక రాజ్యం అని, రాజ్యంగబద్దంగా బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని, ప్రభుత్వం ఇచ్చిన 46 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీలపరంగా రిజర్వేషన్లు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని, రెండు రోజులలో ఎన్నికలు జరిపే విషయంపై నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించిందని ఇలాంటి సందర్భంలో ఎట్టి పరిస్థితిలో చట్టబద్ధంగానే ఎన్నికలు జరపాలని కోరారు. స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేయాలని జిల్లా, పట్టణ, మండల కేంద్రాల్లో నిరాహార దీక్షలు, ధర్నాలు చేపట్టాలన పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుంటే ఎలక్షన్లకు పోతే బీసీ చైర్మన్ రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చి పెద్ద ఎత్తున నిరసన చేసి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తాం అని అన్నారు. ఈ ర్యాలీ లో నరేందర్ రెడ్డి, దాసరి కృష్ణ, ఉపేందర్, మణికంఠ భాస్కర్ ఉష్కశ్రీ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాన్ని కూడా వదలని కాంట్రాక్టర్







**అక్షర కలం/భద్రాచలం**

భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామివారి ఆలయ వస్త్ర విక్రయ కేంద్రంలో విక్రయానికి ఉంచాల్సిన వస్త్రాలను బయట మార్కెట్ నుంచి కొనుగోలు చేసి తీసుకువస్తున్న కాంట్రాక్టర్ చెంచు వెంకట సుబ్బారావు ను ఆలయ ఎస్పీఎఫ్ పోలీసులు పట్టుకున్న ఘటన ఆలయ పరిధిలో కలకలం రేపింది.మంగళవారం ఉదయం ఎస్పీఎఫ్ సిబ్బంది తనిఖీల సందర్భంగా అనుమానాస్పదంగా వస్త్రాలతో వెళ్తున్న వ్యక్తిని ఆపి విచారించగా, ఆ వస్త్రాలు భక్తులు స్వామివారికి సమర్పించినవి కాదని, బయట బట్టల షాపులో కొనుగోలు చేసినవని తేలింది. పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్త్రాలలో మూడు చీరలు, ఏడు పంచెలు, రెండు శాలువాలు ఉన్నట్లు తెలిసింది.ప్రతి సంవత్సరం ఆలయం నిర్వహించే స్వామివారి వస్త్రాల వేలంపాటలో ఈసారి యాభై లక్షలకు కాంట్రాక్ట్ దక్కించుకున్న కాంట్రాక్టర్, భక్తులు సమర్పించిన ఒరిజినల్ వస్త్రాల బదులు తక్కువ ధరకు బయట మార్కెట్ నుంచి కొనుగోలు చేసిన వస్త్రాలను తెచ్చి దేవస్థానం వస్త్రాలతో కలిపి, ఎటువంటి బిల్లులు లేకుండా భక్తులకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే విధానం కొంతకాలంగా కొనసాగుతోందన్న సమాచారంపై ఎస్పీఎఫ్ సిబ్బంది అప్రమత్తమై ఈరోజు ఘటనను బయటపెట్టారు.ఈ విషయం వెంటనే ఆలయ ఉన్నతాధికారులకు తెలియజేయగా, ఘటనను పరిశీలించిన ఆలయ ఈవో దామోదర్ రావు దీనిపై స్పందించారు. బయట నుండి కొనుగోలు చేసిన వస్త్రాలను స్వామివారి పేరుతో విక్రయించడానికి తెచ్చిన విషయం నిజమేనని ధృవీకరించారు.అంతేకాక, "ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, చట్టప్రకారం సంబంధిత కాంట్రాక్టర్ చెంచు వెంకట సుబ్బారావు పై కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఆలయ ఈవో దామోదర్ రావు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**అక్షర కలం /భద్రాచలం**

భద్రాచలం, ఎయంసి కాలనీలో ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుభీమన సాగర్,తేజశ్రీ ల కు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పూర్తి చేసుకొని గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేసారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు సమర్పించి అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది.గృహప్రవేశ కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే ని భీమన సాగర్ కుటుంబ సభ్యులు శాలువాతో సన్మానించారుఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడుతున్న యువకులు: ఇన్స్పెక్టర్ బాలకృష్ణ



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం నగరంలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. మంగళవారం నగరంలోని రాపర్తి నగర్ లో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులకు ముగ్గురు యువకులు ఒక మోటార్ సైకిల్ పై వస్తూ పోలీసుల చూసి పారిపోతుండగా వారిని అదుపులోకి తీసుకుని విచారించగా ఈ ముగ్గురు కలసి గత కొంతకాలంగా చెడు వ్యసనాలకు బానిసలై చదువు మానేసి స్నేహితుల వెంట తిరుగుతూ మోటార్ సైకిల్ దొంగతనాలు చేస్తున్నారని తెలిపారు.. గత రెండు నెలల్లో ఖమ్మం రెండవ పట్టణ మరియు ఖానాపూర్ హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం ఐదు మోటర్ సైకిల్ దొంగతనాలు చేశారని తెలిపారు. ఈ ముగ్గురు యువకులు కూడా మైనర్లని పేర్కొన్నారు. వారి నుండి ఏడు లక్షల విలువచేసే ఐదు మోటర్ సైకిల్లు రికవరీ చేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరిచినట్లు ఇన్స్పెక్టర్ వివరించారు.

# యశోదా ఆసుపత్రుల్లో అత్యుత్తమమైన వైద్య సేవలు

**-తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడిన మలక్ పేట యశోదా వైద్యబృందం**





**అక్షరకలం - నల్లగొండ**

యశోద ఆసుపత్రులు ప్రజలకు అత్యుత్తమైన వైద్య సేవలు అందిస్తున్నాయి. మలక్ పేట యశోద వైద్య బృందం ప్లాసెంటా అక్రెటా కేసులో సిజేరియన్ చేసి తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను గైనకాలజిస్ట్ డాక్టర్ లేపాక్షి దాసరి వెల్లడించారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మనోరమ హొటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గర్భధారణలో కనిపించే అత్యంత అత్యవసర పరిస్థితుల్లో ప్లాసెంటా అక్రెటా చాలా తీవ్రమైనది. ఈ పరిస్థితిలో ప్లాసెంటా గర్భాశయం లోపలికి బలంగా అతుక్కుపోతుంది. డెలివరీ సమయంలో తీవ్రమైన రక్తస్రావం జరిగి తక్షణ సహాయం అందకపోతే తల్లి ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. ప్లాసెంటా ప్రీవియాతో కలిసి ఉండటం, ముందు సిజేరియన్, ఇలాంటి సందర్భాల్లో మేము సాధారణంగా వేగంగా సిజేరియన్ హిస్టరెక్టమీ చేస్తాం. కానీ ఈ కేసులో ఫ్రోజెన్ పెల్విస్ కడుపులో టిబి కారణంగా ఏర్పడిన తీవ్రమైన అతుకులు ఉండటం వల్ల శస్త్రచికిత్స సవాలుగా మారింది. ఇలాంటి ప్రమాదకరమైన స్థితిలో ఉన్న కేసుల్లో సకాలంలో సరైన వైద్యాన్ని అందించి తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడేందుకు అనుభవజ్ఞులైన గైనకాలజీ, యూరాలజీ, అనస్థీషియా వైద్యులు, ముందస్తు ప్రణాళిక, అత్యాధునిక శస్త్రచికిత్సా సదుపాయాలు అవసరం. అలాంటి హై రిస్క్ కేసులో మలక్‌పేట్ యశోదా ఆసుపత్రి వైద్య బృందం విజయవంతంగా సకాలంలో సరైన, అత్యంత క్లిష్టతరమైన శస్త్రచికిత్స చేసి తల్లి,బిడ్డల ప్రాణాలను కాపాడింది. అత్యాధునిక ప్రసూతి, అత్యవసర వైద్య సేవలు, ఐసీయూ ఇంటర్వెన్షనల్ సర్జరీ టీముల సేవలు, నిపుణులైన వైద్య బృందాలు యశోదా ఆసుపత్రి శాఖలన్నింటిలోనూ 24 గంటలూ అందుబాటులో ఉన్నాయని, నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని మలక్ పేట యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.

# మహిళలని కోటీశ్వరులు చేయడమే రేవంత్ రెడ్డి లక్ష్యం...-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి,నవంబర్ 25,అక్షర కలం**

ప్రజా ప్రభుత్వంలో మహిళలను కోటీశ్వరులని చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.కల్వకుర్తి పట్టణంలోని పద్మశాలి భవనంలో జరిగిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా మరోసారి రాష్ట్రంలోని మూడు లక్షల 50 వేల స్వయం సహాయక మహిళా సంఘాలకుకోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుందని రాష్ట్ర వ్యాప్తంగావడ్డీ లేని రుణాలను అందించేందుకు శ్రీకారం చుట్టింది.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లువడ్డీ లేని రుణాలను ఇచ్చిన విషయం తెలిసిందే.తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలనుకోటీశ్వరులుగా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు,తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు,500 రూపాయలకు గ్యాస్,ఇందిరమ్మ ఇల్లు, వడ్డీ లేని ఋణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పథకాలు అందుతున్నాయి అని తెలిపారు.మహిళా సంఘాల కు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే పనిని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అప్పగించింది. బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలను కల్పించడం, ఇటీవల కాలంలో పెట్రోల్ బంకుల నిర్వహణను కూడా మహిళలకు అప్పగించింది. అంతేకాక ప్రతి జిల్లా కేంద్రంలో ఎంపిక చేసిన ప్రాంతాలలో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయడమే కాకుండా, వికలాంగులు, జెండర్ సమస్యల కోసం సామాజిక కార్యక్రమాలనిర్వహణను, గ్రామ సంఘాలకు,మండల సమాఖ్యలకు భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం కల్పిస్తున్నది అని తెలిపారు.



# గురు తేగ్ బహద్దర్ సాహిబ్ జీ ఘనంగా నివాళులు



**అక్షర కలం: చిట్యాల ( నవంబర్ 25 )**

నల్గొండ జిల్లా చిట్యాల లోని స్థానిక గురుద్వారాలో మంగళ వారం రోజున శ్రీ గురు తేగ్ బహద్దర్ సాహిబ్ జీ 350వ వర్ధంతిని స్థానిక శిక్కులు శబద్ బాణీ కీర్తనలు తో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గురు ధర్మ ప్రచార పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు బహదూర్ సింగ్ మాట్లాడుతూ కాశ్మీర్ హిందూ పండితులు భారతదేశ హిందువులను మరియు మా ధర్మ రక్షణ మీ ధర్మ సంస్థ (సిక్కు మతం) తోటే సాధ్యం అని శిక్కు మతధర్మ పీఠం తొమ్మిదవ గురువుగా ఉన్న శ్రీ గురు తేగ్ బహద్దర్ సాహిబ్ జీ వద్ద శరణు వేడితే ధర్మ పక్షమైన హిందువుల కోసం నిలబడి ఆనాటి పాలకుల నుండి హిందువులను కాపాడిన మానవతవాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంత్ సింగ్, ప్రేమ్ సింగ్, కుల్దీప్ సింగ్, పరమేశ్వర్ సింగ్, సికిందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలి

**సి ఎస్ సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలి**

**పల్లా దేవేందర్ రెడ్డి, చిన్నపాక లక్ష్మీనారాయణ**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పుతూ జారీ చేసిన జీవో నెంబర్ 12 ను సవరించి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలని, సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, సిఎస్ సి హెల్త్ టెస్టులు ను రద్దు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి (సిఐటియు) చినపాక లక్ష్మీనారాయణ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో




నల్లగొండ డిసిఎల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులు దుర్వినియోగం అవుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్విత, పాక్షిక అంగవైకల్యం లాంటి స్కీములను జీవో నెంబర్ 12 ద్వారా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇస్తూ 346.36 కోట్ల క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం కార్మికులకు అన్యాయం చేయడమేననీ అన్నారు. సిఎస్ సి హెల్త్ కేర్ టెస్టుల వల్ల కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలు లేవని మళ్లీ వైద్యం కోసం వెళితే ఏ హాస్పిటల్ వాళ్ళు అయిన టెస్టులు చేసిన తర్వాతనే వైద్యం చేస్తున్నారని కావున వెంటనే సిఎస్సి సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది నిర్మాణ రంగా కార్మికుల రెక్కల కష్టంతో పోగుపడ్డ సంపదను కార్మికుల సంక్షేమానికి కాకుండా ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టడం అన్యాయమని విమర్శించారు.అవసరం ఉన్నా లేకున్నా ప్రతి కార్మికుడు పేరు మీద 2వేల 309 ప్రీమియం చెల్లిస్తూ పోతే బోర్డు నిధులు రోజురోజుకు తరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సిఎస్ సి హెల్త్ చెకప్ పేరుతో 500 కోట్లు కాజేశారని అన్నారు. కార్మికులకు మాత్రం ఇవ్వాల్సిన నష్టపరిహారాలు వేల సంఖ్యలో పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించే తీరిక ప్రభుత్వానికి అధికారులకు లేదని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిర్మాణరంగ కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, గడువు దాటిన 13 లక్షల కార్డులను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిర్వీర్యం చేసే ప్రయత్నాలు విరమించుకోవాలని కోరారు. భవనిర్మాణ కార్మికులు సహజమరనానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని 50 ఏళ్లు దాటిన కార్మికులకు కనీస పెన్షన్ అమలు చేయాలని వివాహ,కానుపు స్కీం కింద లక్ష రూపాయలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోకపోతే డిసెంబర్ 5న లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడిస్తామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ చట్టాలను తక్షణమే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎల్ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు బొంగరాల నరసింహ, కార్యదర్శి జి. నగేష్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కే ఎస్. రెడ్డి, బరిగల వెంకటేష్, బి డబ్ల్యూ సి జిల్లా అధ్యక్షులు కేశవులు, పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, వివిధ సంఘాల నాయకులు గుండె రవి, రెవల్లి యాదయ్య, గుండ నాగయ్య, పోలే సత్యనారాయణ,బెల్లం శివయ్య, ఎస్. సైదాచారీ, ఏ. మల్లయ్య, జే. వెంకట్రాములు, జి. నరేందర్, సాగర్ల మల్లయ్య, యాదయ్య, శంకర్ వి. లెనిన్, మంద రాజు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నల్లగొండ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజు కు మెమొరాండం అందజేశారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**అక్షరకలం - చండూరు**

చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశానుసారం మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నాయకత్వంలో మంగళవారం ఇందిర మహిళా శక్తి చీరల పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు (ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు)కురుపాటి గణేష్,కాంగ్రెస్ పార్టీ గుండ్రపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు,ఇందిరమ్మ



గృహ కమిటీ సభ్యులు కాసాల పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుమణి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కూరి రంగారెడ్డి, ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు వందనపు నరేందర్, కాంగ్రెస్ పార్టీ గుండ్రపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కురుపాటి శ్రీను, యువజన కాంగ్రెస్ చండూరు మండల నాయకులు కురుపాటి నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలవర్తి శ్రీను, ముచ్చపోతుల శ్రీరాములు, పట్ల వెంకన్న, తీగల కృష్ణయ్య, గ్రామ ప్రజలు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ సిద్ధం..ఆర్ అంజయ్య చారి సిపిఐ




నాంపల్లి అక్షర కలం

మంగళవారం నాంపల్లి మండలం సిపిఐ పార్టీ మండల కార్యవర్గ సమావేశం పల్లె సైదులు సిపిఐ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆర్ అంజయ్య చారి హాజరై మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల అఖిల భారత స్థాయి ముగింపు ఉత్సవాలు 2025 డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాదిమందితో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, మన భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని తొలుత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ, నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, సీతారామ ప్రాజెక్టు, అలుపెరుగని పోరాటం సిపిఐ పార్టీ చేసింది, డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ పార్టీ బహిరంగ సభకు నాంపల్లి మండలం వివిధ గ్రామాలను వేలాది మంది తరలిరావాలని అన్నారు, సిపిఐ పార్టీ గ్రామ శాఖ సమావేశాలు జరిపి సభ్యత్వం పునరుద్ధరణ డిసెంబర్ 15 వరకు పూర్తి చేయాలని. తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జనం పాట జగన్ , సిపిఐ మండల సహాయ కార్యదర్శి నేతాళ్ళ రాజు, మండల కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య, కోరే సత్తయ్య,నేరళ్ళ సైదులు, దండిగా వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ పైపు పగిలి వృధాగా పోతున్న నీరు



నాంపల్లి, అక్షర కలం

రేవల్లి గ్రామప రిధిలో మిషన్ భగీరథ నీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ప్రజలు తెలిపిన వివరాలు గ్రామానికీ వచ్చే మిషన్ భగీరథ వాటర్ పైపు పగిలి నీళ్లు వృధాగా పోతున్నాయి. ఇదే విషయాన్ని వాట ర్ సప్లై సిబ్బందికి ఆర్ డబ్ల్యు ఏఇఇ కూడా తెలియపరిచినా పట్టించుకోవడం లేదని మంచినీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నిర్లక్ష్యం వహిస్తూ మిషన్ భగీరథ వాటర్ పైపు పగిలి రోడ్ల మీద నీళ్ళు వృధాగా పోతున్న పట్టించుకోవడం లేదని తక్షణమే ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి రేవల్లి గ్రామంలో మిషను భగీరథ వాటర్ సరఫరా చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఆపద అంటే చాలు వాలిపోతాడు

**– మంచి తనం కనుమరగవుతున్న నేటి రోజుల్లో ఆపద్బాంధవుడిగా"కురసం"**

**– అనునిత్యం ప్రజాసేవే తన లక్ష్యం**

అక్షర కలం/ కారేపల్లి:



కారేపల్లి: మాయమైపోతున్నారన్నా.. మనిషన్న వాడు అనే పాట తరుచు వింటూనే ఉంటాము. నేటి రోజుల్లో మంచితనం తగ్గి బంధువులు సైతం వాణిజ్య పరంగా ప్రతీ వారినీ చూస్తున్న నేపథ్యంలో మానవత్వం పరిమళించేలా అందరికీ సమస్య ఏదైనా అండగా వుంటూ అందరి క్షేమం కోసం పాటుపడే మహోన్నత వ్యక్తి ఎర్రబోడు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచి కురసం సత్యనారాయణ. ఖమ్మం జిల్లాలోని కారేపల్లి మండలం ఎర్రబోడు గ్రామానికి చెందిన గిరిజన ముద్దుబిడ్డ" కురసం సత్యనారాయణ". ఒకవైపు ప్రజల బాగోగులను చూస్తూ.. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తూ అధిష్టానం నుంచి, గ్రామ ప్రజలు అందరి మన్ననలు పొందుతున్నారు. నేటి సమాజంలో అధిక శాతం ప్రజలు స్వార్థంతో, స్వీయ అభ్యున్నతికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో ప్రజల సమస్యలే తన సమస్యలుగా అండగా నిలిచి సమస్య పరిష్కారానికి కృషి చేసే మహోన్నత వ్యక్తి కురసం సత్యనారాయణ. వారి తల్లిదండ్రులు, సత్యనారాయణ దశాబ్దాలుగా నాటి ఇందిరాగాంధీ కాలం నుండి తాను తన కుటుంబం సైతం కాంగ్రెస్ అభ్యున్నతికి ప్రధాన పాత్ర పోషించిన చరిత్ర సైతం ఉండటం గమనార్హం. గిరిజన బిడ్డలు సమస్యలు పరిష్కరించాలని అనునిత్యం పోరాడిన మహానేత కురసం సత్యనారాయణ అనడంలో అతిశయోక్తి లేదు. ఏళ్ల తరబడి తన తండ్రి, తల్లి కురసం ఎర్రమ్మ సైతం ఎర్రబోడు గ్రామంలో హస్తానికి అభయ హస్తంగా నిలిచింది అనడంలో సందేహం లేదు.

**– ఆపద కాలంలో అండగా కురసం**

కారేపల్లి మండలం లోని ఎర్రబోడు గ్రామంలో ప్రజలు ఆపద అని వస్తే చాలు.. సమస్య ఏదయినా సమయంతో సంబంధం లేకుండా.. అర్ధరాత్రి అయినా సరే.. అన్నా అంటే చాలు ఆర్ధికంగా, ఆరోగ్యం పరంగా సమస్యలు పరిష్కారం కోసం అండగా నిలిచి పరిష్కారం అయ్యే వరకు పోరాడే మహోన్నతమైన వ్యక్తి కురసం సత్యనారాయణ.

# ఐటీడీఏ కార్యాలయం ముందు ధర్నా

అక్షర కలం/భద్రాచలం

ఈరోజు భద్రాచలం ఐటిడిఏ ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వలస ఆదివాసీ లందరికీ పోడుమలకు పట్టాలు ఇవ్వాలని కులదీవికరణ పత్రాలు ఇవ్వాలని రహదారుల సౌకర్యం కల్పించాలని విద్య మరియు వైద్య సదుపాయాలు కల్పించాలని ఐటిడిఏ పిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య , ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాధన పల్లి సతీష్,ఎక్స్ జెడ్పిటిసి గుగ్గిళ్ళ లక్ష్మి, యువజన నాయకులు వజ్రా నరేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మడకం దేవా, మాడయ్య, అనిల్, రాంబాబు, కోవాసి లక్ష్మయ్య, కలమ బుజ్జయ్య, వంజం సోనా కుంజ భీమయ్య ,మేడ్ ఐత ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



# మహిళల ఆర్థిక స్వావలంబనకు క్రమశిక్షనే మూలం





**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**26 కోట్ల 34 లక్షల చెక్కుల పంపిణీ**

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు క్రమశిక్షణగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 26 కోట్ల 34 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు క్రమశిక్షణగా ఉండాలని, ధైర్యంగా ముందుకు వెళ్లాలని, ఇందుకు జిల్లా యంత్రాంగం తోడుగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలను మహిళల పేరుపైన ఇస్తున్నదని, అందువలన మహిళలు ప్రతి అంశంపై మనసుపెట్టి నేర్చుకోవడంతోపాటు, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నల్గొండ జిల్లా ఇటీవల జాతీయస్థాయి అవార్డు పొందిందని, మహిళా సంఘాలు సైతం అవార్డు పొందే దిశగా కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వం మహిళలకు పెట్రోల్ పంపులను అప్పగించిందని, నల్గొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన పెట్రోల్ పంపును డిసెంబర్లో ప్రారంభిస్తామని, అలాగే తిప్పర్తి లో పెట్రోల్ పంపు ఏర్పాటు చేస్తామని, నల్గొండ,తిప్పర్తి మండలాలలో రైస్ మిల్లుల నిర్వహణకు మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ ఇప్పించి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, పీడీలు నల్గొండ జిల్లా పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలోని 32 మండలాలో ఉన్న 22వేల 997 స్వయం సహాయక మహిళా సంఘాలకు డిసెంబర్ 2023 నుండి ఫిబ్రవరి 2025 వరకు అందించిన 66 కోట్ల 78 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కును ప్రదర్శించారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి మాట్లాడారు. జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు, నల్గొండ నియోజకవర్గంలోని మండలాల మహిళా సమాఖ్య అధ్యక్షులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మహిళా సంఘాలను బలపేతం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం ..ఎమ్మెల్యే బాలు నాయక్






అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

స్వయం సహాయక మహిళా సంఘాలను బలోపేతం చేయాలన్న తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీలో భాగంగా మంగళవారం ఆయన దేవరకొండ నియోజకవర్గం లోని వైష్ణవి ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గానికి సంబంధించి 11.93 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళా సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలు బాగుంటే కుటుంబాలు బాగుంటాయని, తద్వారా గ్రామాలు, జిల్లా బాగుపడుతుందని అన్నారు. గడచిన 10 సంవత్సరాలలో గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఇవ్వలేదన్నారు. తమ ప్రభుత్వం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పటినుండి మహిళా సంఘాలను పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు. మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లిస్తున్నందున బ్యాంకర్లు కోట్లాది రూపాయలను మహిళలకు రుణంగా ఇస్తున్నారని, ఇది వారిపైఉన్న విశ్వాసం, నమ్మకానికి నిదర్శనమని అన్నారు. వడ్డీ లేని రుణాలతో పాటు బ్యాంకు లింకేజీ కింద పెద్ద మొత్తంలో రుణాలను ఇవ్వడం జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యంతో పాటు, బస్సు కొనుగోలు ద్వారా ఆదాయం వచ్చేలా ప్రభుత్వం ఆకాశం కల్పించిందని, అలాగే నల్గొండలో మహిళా సంఘాలకు పెట్రోల్ పంపు నిర్వహణ కల్పించడం జరిగిందని,భవిష్యత్తులో దేవరకొండకు సైతం పెట్రోల్ పంపును ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో మహిళా సంఘాలు బలోపేతం కావాల్సి ఉందని, సంఘాల సమస్యలను తీర్చి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. నియోజక వర్గం లో ప్రస్తుతం 61,000 మంది స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారని, 5000 పైగా సంఘాలు ఉన్నాయని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా అర్హులైన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా, రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్నబియాన్ని ఇస్తున్నదని, సన్న బియ్యంతో పాటు , సన్న ధాన్యం పండించే రైతులకు 500 రూపాయల బోనస్, రైతు భరోసా వంటివి అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తున్నదని, దేవరకొండ నియోజకవర్గం లో మొత్తం 17 వేల ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నదే లక్ష్యం గా పెట్టుకున్నామని ఆయన వెల్లడించారు. గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి అధికారులు, మండల, డివిజన్ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

# అక్రమ నిర్మాణం - విక్రయాలపై చర్యలు తీసుకోవాలి

**– నమ్మించి మోసం చేశారు**

**– రెండు గదులు, ఇంటి స్థలంకొని 14 లక్షలు మోసపోయాం**

**– విలేకర్ల సమావేశంలో బాధితుడు పావులూరి వెంకటేశ్వర్లు**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:




ఖమ్మం నగరం మధురానగర్ 3వ లైన్లో ఎన్ఎస్పి కాలవకట్టపై మండే వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఎన్ఎస్పి స్థలాన్ని ఆక్రమించి డాక్యుమెంట్లు, ఫ్లాట్ నెంబర్ లేకుండా ఇండ్లు నిర్మించి విక్రయించేందుకు నమ్మించి 14 లక్షలు మోసం చేశారని పావులూరి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశాడు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2005 లో 150 గజాల స్థలాన్ని 2-233/7 ఇంటి నెంబర్ పేరుతో 1032 గజాలు కుటుంబ సభ్యుల పేరుతో ఆక్రమించి తప్పుడు దృపత్రాలు సృష్టించి, ఇండ్లు కట్టించి అమ్మకానికి పెట్టి మండే వెంకటేశ్వర్లు, ఆయన కుటుంబ సభ్యులు అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించాడు. అందులో భాగంగానే సర్వేనెంబర్ 412లో 168.81 గజాల స్థలంలో రెండు గదులు ఇల్లు నిర్మించి తన భార్య పేరుతో 2013లో 14 లక్షలకు అమ్మాడని వాపోయారు. ఎన్ఎస్పి అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారని అందులో నేను కొనుగోలు చేసిన ఇల్లు కూడా కూల్చివేసారని తెలిపారు. ఇట్టి విషయంపై మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్ లకు ఫిర్యాదు చేశామని చెప్పారు. మండే వెంకటేశ్వర్లు అతని కుటుంబ సభ్యులు చేసే మోసాలను ప్రజలు గమనించి ఎవ్వరూ కూడా అటువంటి ఇంటి స్థలాలు, ఇండ్లను కొనుగోలు చేసి మోసపోవద్దని పేర్కొన్నారు. ఎన్ఎస్పి, మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్.. ఎన్ఎస్పి భూముల్లో అక్రమ నిర్మాణాలు, విక్రయాలపై విచారణచేసి వారిపై కఠిన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో జాలాది రవికుమార్ పాల్గొన్నారు.

## మీడియా వర్సెస్ పోలీస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్: - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్





(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,25)

నారాయణపేట: నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నీలో భాగంగా మంగళవారం స్థానిక మినీ స్టేడియం గ్రౌండ్‌లో మీడియా వర్సెస్ పోలీస్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా కొనసాగింది. ఇలాంటి క్రీడా పోటీలు సామాజిక సమన్వయం, క్రీడాస్ఫూర్తి, స్నేహబంధాన్ని పెంపొందించడానికి దోహద పడతాయని ఈ క్రికెట్ మ్యాచ్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించి కొద్ది సేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. ఎస్పీ మాట్లాడుతూ..."పోలీస్, మీడియా రెండూ సమాజానికి సేవ చేసే ముఖ్యమైన రంగాలు అని, ఇలాంటి ఫ్రెండ్లీ మ్యాచ్‌లు పరస్పర అర్థం చేసుకునే స్వభావాన్ని, టీమ్ స్పిరిట్‌ను మరింత పెంచుతాయి" అని అన్నారు. అయితే టాస్ గెలిచిన మీడియా జట్టు నిర్ణీత 8 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 44 రన్స్ చేశారు. అనంతరం 45 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పోలీసు జట్టు 6 ఓవర్లకు 3 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. కాగా ఈ మ్యాచ్‌లో మీడియా టీమ్, పోలీస్ టీమ్‌లు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించాయి. ప్రేక్షకులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హాక్, డి పి ఆర్ ఓ రషీద్ ,సిఐ శివ శంకర్, డీ పీ ఆర్ ఓ మహమ్మద్ రషీద్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, ఎస్.ఐ. నరసింహ, ఎస్.ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్, శివ శంకర్, జర్నలిస్టులు, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాల ప్రాంగణానికి ఎర్రమట్టి వితరణ:




(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 25)

ధన్వాడ: నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలో గల యుపిఎస్ మందిపల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళ వారం ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులకు మైదానంలో ఆడుకోవడానికి వీలుగా 11 ట్రిప్పుల ఎర్రమట్టిని వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షులు సిహెచ్ నరేష్, మహారాజ్ జిల్లా నాయకులు మల్లికార్జున, మహారాజ్ వెంకటేష్, మహారాజులు ,పాల్గొన్నారు గతంలో కూడా విద్యార్థులకు దాహార్తిని తీర్చేందుకు 2023 నుండి ఇప్పటివరకు ఫిల్టర్ వాటర్ ని అందజేయడం జరిగిందని, వీరి సేవా కార్యక్రమాలకు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం. నర్సింలు, ఎం. శ్రీనివాసులు, అనిత, అంగన్వాడి టీచర్ జానకమ్మ , విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## కారు టాక్టరు 'ఢీ' పలువురికి గాయాలు.




(అక్షర కలం ,నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్ 25,)

మరికల్: నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలో కన్మనూరు గ్రామానికి వెళ్లే టర్నింగ్ సమీపంలో మంగళవారం నాడు సాయంత్రం కారు, టాక్టరు ఢీకొన్న సంఘటనలో పలువురికి గాయాలు అయ్యాయి. గాయాలైన వారిని చికిత్స నిమిత్తం, ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మరికల్ పోలీసులు తెలిపారు. ఈ ప్రదేశంలో పలుసార్లు ప్రమాదాలు జరగడం అతివేగమే కారణమని అక్కడక్కడ స్పీడ్ బ్రేకులను అమర్చాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.




# ప్రజలతో మమేకమై రాజకీయంలో దూసుకెళ్తున్న యూత్ లీడర్...










### నేడు ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్ర బాబు బర్త్ డే

మంగపేట, నవంబర్ 25 అక్షర కలం

రాజకీయాలలో యువతకు ఆదర్శంగా నిలుస్తూ ములుగు రాజకీయాలలో దూసుకెళ్తున్న యూత్ లీడర్ అతను . అతనే కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్ర బాబు. నేడు ( బుధవారం ) కర్రి నాగేంద్ర బాబు బర్త్ డే . కర్రి నాగేంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా జనవాణి ప్రత్యేక కధనం.

#### రాజకీయ ప్రస్థానం ........

ఎదుగిన కొద్ది ఒదుగుతూ ఉండాలి అనే దాన్ని ఒంట పట్టించుకున్న యువ నాయకుడు కర్రి నాగేంద్ర బాబు. ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన కర్రి నాగేంద్రబాబు చిన్న వయస్సులోనే, స్వల్ప కాలంలోనే అనేక పదవులు పొంది ఏ పదవిలో ఉన్నా ఆ పదవికి వంద శాతం న్యాయం చేస్తున్నాడు. 2017 నుండి కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ రాజుపేట గ్రామ అధ్యక్షులుగా, 2018 లో మంగపేట మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా 2019 లో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా, 2020 నుండి ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా చురుకుగా పార్టీ కోసం పని చేస్తున్నాడు.

#### ప్రతిపక్షమైనా .... పాలక పక్షమైనా

కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా , పాలక పక్షంలో ఉన్నా ప్రత్యర్ధి పార్టీల విమర్శలను సోషల్ మీడియా ద్వారా గట్టిగా తిప్పికొట్టే నైజం, తానున్న పార్టీ గొప్పదనాన్ని మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళడం నాగేంద్రబాబు తత్వం .

#### అధినాయకత్వం దగ్గర ప్రత్యేక గుర్తింపు .........

కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం దగ్గర కర్రి నాగేంద్రబాబు కు ప్రత్యేక గుర్తింపు ఉంది. రాష్ట్ర మంత్రి సీతక్క , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, మంత్రి సీతక్క తనయుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు సూర్య తదితరులకు ఆప్తుడుగా వారి ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ వారి మన్ననలు పొందుతూ ప్రజాక్షేత్రంలో తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

### చిత్తశుద్ధితో ముందుకెళ్లాలి

### ఇందిరమ్మ ఇల్లు పథకం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసాన్ని ఇస్తుంది

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ






మహిళలు చిత్తశుద్ధితో ముందుకెళ్లాలని, మహిళ కోసం మహిళనే అండగా నిలబడాలనిజిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళ వారం ఆమె మాడుగుల పల్లి మండలం, పోరెడ్డి గూడెంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం కార్యక్రమానికి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసాన్ని అందిస్తోందని కలెక్టర్ అన్నారు. తక్కువ సమయంలో ఇల్లు నిర్మించుకోవడం చాలా గొప్ప విషయమని, పోరెడ్డి గూడెం పైలెట్ ప్రాజెక్టు కింద లేనప్పటికీ, జూన్ లో వర్షాలు వచ్చినా త్వరగా ఇండ్లు నిర్మించుకొని లబ్ధి పొందడం నూతన గృహప్రవేశాలు చేసిన కుటుంబాలను అభినందించారు. మహిళలు మహిళ శక్తిగా ఎదగాలని, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, మహిళలకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు, బస్సుల నిర్వహణ, బ్యాంక్ లింకేజీ రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలు ఒకేపనికి పరిమితం కాకుండా, అని రంగాల్లో అభివృద్ధి చెందాలని, మహిళల పేరు మీదనే కల్యాణ లక్ష్మి, ఇందిర మహిళా శక్తి చీరల వంటి పథకాలు అందిస్తుందన్నదని తెలిపారు. ఇల్లు ఒక కుటుంబానికి భద్రత, మహిళకు గౌరవమని, వారు ఇష్టపడేది చీరలు ఇల్లు అని అన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు భత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రకాలుగా అభివృద్ధి సాధించేందుకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు, వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళ శక్తి చీరలు, తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నదని, వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం శాసనసభ్యులు, ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్ మహిళలకు ఇందిర మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, తదితరులు, ఉన్నారు.

# నిరాశ్రయులకు ప్రభుత్వ అండ

### -భరోసా ఇచ్చిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### -ప్రభుత్వ సేవలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు

### - నిరాశ్రయుల విశ్రాంతిభవనం ఆకస్మిక తనిఖీ

### - ముఖ ముఖీ మాట్లాడి వారి యోగ క్షేమాలను తెలుసుకున్న కలెక్టర్

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

నిరాశ్రయులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి భరోసా ఇచ్చారు. ప్రభుత్వ సేవలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుం టామని తెలిపారు. మంగళవారం మిర్యాలగూడ ప్రకాష్ నగర్ లోని నిరాశ్రయుల విశ్రాంతిభవనం ను ఆకస్మికతనికి చేశారు. ఆశ్రమంలో ని సైదిరెడ్డి అనే వ్యక్తితో మాట్లాడి జిల్లా కలెక్టర్ అతని యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీరు ఎక్కడి నుంచి వచ్చారు? మీది ఏ ఊరు ? ఎన్ని రోజుల నుంచి ఇక్కడ ఉంటున్నారు? అని అడిగారు. తనది గుర్రప్ప గూడెం అని, నెల రోజుల నుంచి ఇక్కడ ఉంటున్నానని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరాశ్రయుల భవనాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విశ్రాంతి గదిలో శుచిత భోజనం, ఆరోగ్య పరీక్షలు సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, తహసీల్దార్ సురేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్ఐ రామకృష్ణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళలను ఆర్థికంగా బలపడే దిశగా ప్రభుత్వం చేపట్టిన పథకాలు రాష్ట్ర వ్యాప్తంగా సత్ఫలితాలు

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు





సూర్యాపేట అక్షర కలం

మంగళవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ నందు స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణి కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా అయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం, వడ్డీరహిత రుణాలు, సోలార్ ప్లాంట్లు, నూతన రేషన్ కార్డులు వంటి పథకాలు మహిళల పురోగతికి గణనీయంగా తోడ్పడుతున్నాయని పేర్కొన్నారు.స్వయం సహాయక సంఘాలు సభ్యులు సమయానికి రుణాలు చెల్లించడటంతో 20 నుంచి 30 లక్షల రుణాలు ఇవ్వటానికి బ్యాంకు లు కూడా ముందుకు వస్తున్నాయని అభినందించారు.కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ మాట్లాడుతూ మహిళ సాధికారత సాధించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ చేస్తుందని,మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద అనంతగిరి మండలం లో 496 స్వయం సహాయక సంఘాలకు 41.96 లక్షలు,చిలుకూరు మండలం లో 432 స్వయం సహాయక సంఘాలకు 31.80 లక్షలు,కోదాడ మండలం లో 547 స్వయం సహాయక సంఘాలకు 51.68 లక్షలు, మోతే మండలం లో 293 స్వయం సహాయక సంఘాలకు 17.89 లక్షలు, మునగాల మండలం లో 354 స్వయం సహాయక సంఘాలకు 32.10 లక్షలు,నడిగూడెం మండలం లో 391 స్వయం సహాయక సంఘాలకు 35.53 లక్షలు,మొత్తం కోదాడ నియోజకవర్గం లో 2713 స్వయం సహాయక సంఘాలకు 2.10 కోట్ల రూపాయలను వడ్డీ లేని రుణాల కింద మంజూరు చేసిందని తెలిపారు.ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పేరుట ఇస్తున్న చీరలు చాలా బాగున్నాయని మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, డివిజన్ లో చీరలు పంపిణి దాదాపు పూర్తి అయినదని అన్నారు.ఈ సందర్భంగా 2713 మహిళా సంఘాలకు చెందిన 2.10 కోట్ల రూపాయ ల వడ్డీ లేని రుణాల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో డి పి ఎం లక్ష్మి నారాయణ, ఎంపిడిఓ ఇజాక్ హుసేన్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరిత, మహిళా సంఘం సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే రైతుల ప్రభుత్వం .

– వరి విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి.



( అక్షర కలం,నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 25,)

మరికల్ :,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కొరకు రైతు వేదికల ద్వారా సరఫరా చేస్తున్న సబ్సిడీ వరి విత్తనాలను మరికల్ మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రహిమాన్ తెలిపారు. మంగళవారం మరికల్ మండల కేంద్రంలోని వ్యవసాయ రైతు వేదికలో రైతులకు సబ్సిడీపై అందజేస్తున్న వరి విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి రహిమాన్ మాట్లాడుతూ 27 క్వింటాలు మంజూరయ్యా అన్నారు. 575 సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయ అధికారులు పరుశురాం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, వీరన్న, రామన్ గౌడు, హరీష్ కుమార్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం .

(అక్షర కలం,నారాయణపేట, జిల్లా ప్రతినిధి,నవంబర్ 25,)

మరికల్: నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి ప్రారంభించారు, ఇట్టి డ్రైనేజీ పనులకు రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేయడం



జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి,మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరన్న, గొల్ల కృష్ణయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, రామకృష్ణారెడ్డి, నాయకులు రామకృష్ణ, గోవర్ధన్,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలు

## తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట అక్షర కలం

సూర్యాపేట పట్టణంలో జి వి వి పంక్షన్ హాల్ లో నిర్వహించిన సూర్యాపేట నియోజకవర్గమునకు చెందిన



స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, చీరల పంపిణికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ



సందర్భంగా పర్యాటక సంస్థ చైర్మన్ మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలు నేరుగా మహిళల ఖాతాలోకి జమ అవుతాయని, మహిళలకు 30 లక్షలు రుణాలు ఇచ్చి ఆర్టీసీ బస్సు కొనుగోలు చేసి లీజ్ కు తీసుకొని నెలకు 70,000 ఆదాయం వచ్చేలా చూస్తున్నామని, సోలార్ ప్లాంట్స్, పెట్రోల్ బంక్ లు ఏర్పాటు కు రుణాలు ఇచ్చి మహిళలు ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని అలాగే మహిళలకు ఇందిరా మహిళా శక్తి పేరుట నాణ్యమైన చీరలను సారేగా మార్చి ఇస్తున్నామని అన్నారు.తదుపరి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతే లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని,మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు.మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ, వారి పేరు మీదనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని,ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తోందని, మహిళలు పెట్రోల్ బంక్ లు నిర్వహించుకొనేలా ప్రోత్సహించామన్నారు. ఆర్టీసీలో వెయ్యి బస్సులను మహిళలకు యజమానులను చేశామని, వడ్డీలేని రుణాలు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ పంప్ ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ లాంటి కార్యక్రమాలను మహిళా సంఘాలకే అప్పగించామని గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని వదిలేయగా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టిందని గుర్తుచేశారు. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారే పెట్టి గౌరవించాలని ఉద్దేశంతో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేస్తున్నామని, స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీర ఇస్తున్నామని తెలియజేశారు.అనంతరం సూర్యాపేట నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు చెందిన 1998 స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు కింద 1.51 కోట్ల చెక్కును, ఇందిరా మహిళా శక్తి చీరలను లబ్ధిదారులకు అందజేశారు.సూర్యాపేట నియోజకవర్గం లో 40533 మంది లబ్ధిదారులకు చీరలు పంపిణి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ వేణు మాధవ్, తహసీల్దార్ కృష్ణ య్య, ఏ పి డి సురేష్, ఎంపిడిఓ బాల కృష్ణ, మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం





## హుజూర్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక

సూర్యాపేట అక్షర కలం

మంగళవారం హుజూర్నగర్ పట్టణంలోని కౌండిన్య పంక్షన్ హాల్ లో హుజూర్నగర్ నియోజకవర్గమునకు చెందిన వడ్డీ లేని రుణాలు, చీరల పంపిణి కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించటం ద్వారా ఆర్థికంగా బలోపేతం చెంది కుటుంబ వ్యవస్థ అభివృద్ధి చెండటం తో పాటు రాష్ట్రము అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళలందరికి నాణ్యమైన చీరలు పంపిణి చేయటంతో అక్క చెల్లమ్మలు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.హుజూర్నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హుజూర్నగర్ డివిజన్ లో మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ లు, సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి మహిళలు స్వశక్తిగా ఆర్థికంగా ఎదిగేందుకు స్థలం గుర్తించటం జరిగిందని, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు ఏర్పాటు చేస్తుందని అన్నారు. మహిళలు పారిశ్రామిక వేత్తలు చేసేందుకు, ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఇందిరా మహిళా శక్తి పేరుట అందజేస్తున్న చీరలు నాణ్యతతో పాటు ఆకర్షణియంగా ఊన్నాయని లబ్ధిదారులు తెలియజేస్తున్నారని అన్నారు.తదుపరి హుజూర్నగర్ నియోజకవర్గం పరిధిలోని 7 మండలాలకు చెందిన 2888 స్వయం సహాయక మహిళా సంఘాలకు 2.12 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కు ను, ఇందిరా మహిళా శక్తి చీరలను అందజేశారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ వివి అప్పారావు,తహసీల్దార్ కవిత, ఎంపిడిఓ సుమంత్, ఏ పి ఎం అరుణ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాలు మహిళల ఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయి

సూర్యాపేట అక్షర కలం

తుంగతుర్తి నియోజకవర్గం లో 1724 సంఘాలకు 1 కోటి 24 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ ... తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు. మహిళా సంఘాలను బలోపేతం చేసి వారిని ఆర్థికంగా ముందు వరుసలో నిలబెట్టడం ప్రభుత్వ లక్ష్యం అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ నందు జరిగిన తుంగతుర్తి నియోజకవర్గ మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో తుంగతుర్తి శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ ఈ రోజు తుంగతుర్తి శాసనసభ నియోజకవర్గంలోని ఆరు మండలాలలో గల 1724 మహిళా సంఘాలకు 1,24,77,978 రూపాయలు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని పండగ వాతావరణం లో జరుపుకోవడం సంతోషంగా ఉన్నదని గత





ఎన్నికల సందర్భంగా మహిళ సంఘాలను ముందు వరుసలో నిలబెడతామని, ప్రతి స్కీమ్ మహిళా పేరుమీదనే అమలు చేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ఉచిత బస్సు ప్రయాణం మీద మొదటి సంతకం చేశామని, గృహలక్ష్మి పేరు మీద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తున్నామని, రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ, పేదలకు ఉచిత చీరలు పంపిణీ చేస్తున్నామని, మహిళల చేతిలో సంసారం భద్రంగా ఉంటుందని వారికి ఎక్కువ స్కీములు అమలు చేస్తున్నామని, మహిళల చేతిలో 10,000 పెడితే వాటిని రెట్టింపు చేస్తారని అందుకే వారి పేరు మీద మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ కరెంటు యూనిట్లు, పెట్రోల్ బంకులు, బస్సులు కొనిపెట్టి వాటిని ఆర్టిసి కి అద్దెకి ఇచ్చే విధంగా మహిళా సంఘాలకు అవకాశం ఇస్తున్నామని, మహిళలు సంసారం పిల్లలు బాగా ఉండాలని కోరుకుంటూ తలవంచకుండా బ్రతుకుతారని, మహిళలను మనము ఎంత గౌరవిస్తే వారు అంత ఉన్నత స్థానంలో ఉంటారని మహిళల చేతిలో రాజ్యం భద్రంగా ఉంటుందని, మహిళ ఊరికి సర్పంచ్ గా ఉంటే ఆ ఊరికి గౌరవం, నిజాయితీ, ధైర్యం ఉంటుందని మహిళలకు సముచిత స్థానం ఈ ప్రభుత్వం కల్పిస్తున్నదని, మహిళలు తమ పిల్లలను మగ ఆడ బేధం లేకుండా బాగా చదివించే బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. మహిళలకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న చీరలు మంచిగా ఉన్నవని చాలామంది మహిళలు చీరలు ధరించి రావటం సంతోషంగా ఉన్నదని వారితో ప్రత్యేకంగా ఫోటోలు దిగారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెల్లెలు, అక్కల కోసం నాణ్యతతో కూడిన చీరలను తయారు చేయించి పంపిణీ పంపిణీ చేయిస్తున్నారని, వాటిని కట్టుకొని మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని, రాష్ట్రవ్యాప్తంగా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో నూతన జూనియర్ కాలేజీ మంజూరు చేయబడిందని, తొండలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సి స్కూల్ మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఎ పి డి వి వి అప్పారావు, డి పి ఓ యాదగిరి, తిరుమలగిరి ఎంపీడీవో లాజర్, తాసిల్దార్ హరి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ చామంతి నరేష్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకన్న, డిపిఎం బెనర్జీ, మహిళా మహిళా గ్రూప్ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## 19 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి..

**అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు నిర్వహిస్తూ హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొందిన 19 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి అభినందించారు. ఖమ్మం జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న 19 మంది పోలీసు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కలిపించారు. అందులో నలుగురు మహబూబాబాద్ జిల్లా,14 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు, ఒకరిని ఇతర విభాగానికి కేటాయిస్తు బదిలీ చేశారు.

## బీసీలపై రాజకీయ వివక్షత దుర్మార్గం

- బిసిలకు 22శాతం రిజర్వేషన్ లను పట్టిష్టంగా అమలు చేయాలి
- బీసీ రిజర్వేషన్లపై జిల్లా కలెక్టర్ పునర్ ఆలోచనచేసి న్యాయం చేయాలి
- న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తాం
- బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఆర్జెసి కృష్ణ, మేకల సుగుణారావు




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసి బీసీలకు హామీ ఇచ్చారన్నారు. కోర్టు పరిధిలో ఉన్నందున జీవో నెంబర్ 46 ప్రకారం బీసీలకు 22 శాతం అమలు అమలు చేయకుండా 11.7 శాతం అమలుచేసేందుకు ప్రయత్నం చేస్తూ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఆర్జెసి కృష్ణ, మేకల సుగుణారావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తుందని ఆరోపించారు. జీవో 46 ప్రకారం బీసీలకు 22శాతం రిజర్వేషన్ ను అమలు చేయకుండా 11.7శాతం రిజర్వేషన్లు అమలు చేయడం దారుణం అన్నారు. అన్ని రాజకీయ పక్షాలు బీసీ రిజర్వేషన్లుపై స్పందించాలని విజ్ఞప్తి చేశారు. రఘునాథపాలెం, తిరుమలాయపాలెం మండలాల్లో సగానికి పైగా ఉన్న బీసీలకు ఒక్క రిజర్వేషన్ కూడా ప్రకటించకపోవడం దుర్మార్గం అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ బిసి రిజర్వేషన్లపై పునర్ ఆలోచన చేసి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీసీలకు 22 శాతం అమలయ్యేంతవరకు న్యాయపోరాటం చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిసి జేఏసీ నాయకులు, పిట్టల నాగేశ్వరరావు, కూరాకుల నాగభూషణం, పెరుగు వెంకటరమణ యాదవ్, కొలిచెలం గీత, చల్ల హనుమంతు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం గ్రామంలో హనుమాన్ గాయత్రి యజ్ఞము మరియు హెూమం

**మహా అన్నదానం కార్యక్రమం చేపట్టిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న.**

**అక్షర కలం నాగార్జునసాగర్ :**

నాగార్జునసాగర్ నియోజకవర్గ గుర్రంపోడు మండలం బొల్లారం గ్రామంలో మంగళవారం నాడు హనుమాన్ మాలధారణ ధరించిన స్వాముల ఆహ్వానం మేరకు హనుమాన్ గాయత్రి యజ్ఞము కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి తీర్థప్రసాదాలు అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న.అనంతరం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న ఆధ్వర్యంలో అయ్యప్ప మరియు ఆంజనేయ స్వాములకు అన్నప్రసాద వితరణ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్



కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రముఖ కాంట్రాక్టర్ వెలగపురి కరుణాకర్ రావు, వెలగపురి శ్రీనివాసరావు,వెలగపురి రాంబాబు రావు స్వామి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,మండల మాల మహానాడు అధ్యక్షులు బాలరాజు, కోడుమూరు వెంకటరెడ్డి,కూన్ రెడ్డి సైదిరెడ్డి, ఆం జనేయులు,వెంకట్,జంగాల శ్రవణ్ కుమార్,పరమేష్ గురుస్వామి,గజ్జల నాగార్జున రెడ్డి, షేక్ అబ్దుల్ కరీం, గురు స్వాములు , అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# మత్స్యకారుల అభివృద్ధి కోసమే చేప పిల్లల పంపిణీ... ఎమ్మెల్యే వేముల వీరేశం





## మూసి ప్రాజెక్టులో 19 లక్షల చేప పిల్లల విడుదల

**నకిరేకల్ నియోజకవర్గం : అక్షర కలం ,**



మత్స్యకారుల సంక్షేమం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను పంపిణీ చేసామని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. నల్గొండ జిల్లా నకిరేకల్ లో మంగళవారం నాడు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మూసి ప్రాజెక్టులో 19 లక్షల ఉచిత చేప పిల్లల ను నకిరేకల్ లోని మూసి ప్రాజెక్టులో వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధి కోసం మూసీ లో చేప పిల్లలు వదిలామని అన్నారు. మూసి ప్రాజెక్టులు దాదాపు 19 లక్షల చేప పిల్లలను వదలటం సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నకిరేకల్ నియోజకవర్గంలో ఉన్న చెరువులకు కోటి ఐదు లక్షల చేప పిల్లలు పంపిణీ పంపిణీ చేశామని, 30 వేల ఎకరాలకు సాగు నీటినీ అందించే మూసి ప్రాజెక్టు నకిరేకల్ కు తలమానికం అని అన్నారు. అంతేకాకుండా మూసీ గెస్ట్ హౌస్ ను పునరుద్దిస్తామని మూసీ ప్రత్యేకంగా పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. మత్స్యకారులను ఆర్థికంగా సహకారం కోసం బోటింగ్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేస్తామన్నారు మూసీలో వ్యర్థాలు వదిలిన వారిపై ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఏడి రాజారాం, మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల-మాధవ్ రెడ్డి, సహకారక సంఘ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు..

# మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత...

## నగర మేయర్ పునుకొల్లు నీరజ వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించిందని నగర మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు.రఘునాథపాలెం రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ఖమ్మం నియోజక వర్గం సంబంధించి 996 మహిళా సంఘాలకు 99 లక్షల 95 వేల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించిందని, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. సన్న బియ్యం ప్రభుత్వం అందించడం ద్వారా ప్రతి పేద కుటుంబానికి నెలకు రెండు వేల రూపాయల వరకు ఆదా అవుతుందని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలు పలు చోట్లకు వెళ్లి పని చేసుకునే సౌలభ్యం లభించిందని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తుందని అన్నారు. వడ్డీ లేని రుణాలను మహిళలు తమ వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని అన్నారు. మహిళలు ఐకమత్యంతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి చేరుకోవాలని మేయర్ ఆకాంక్షించారు. రఘునాథ పాలెం మండలంలో రైతులకు సాగునీరు అందించేందుకు కార్యాచరణ మంత్రివర్యులు అమలు చేస్తున్నారని, ఇక్కడే సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, స్వామి నారాయణ విద్యాసంస్థలు, మెడికల్ కళాశాల సైతం ఏర్పాటు అవుతున్నాయని అన్నారు. పిల్లలను మంచిగా చదివించి, ఉన్నతులను చేయాలన్నారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ మాట్లాడుతూ, ఖమ్మం నియోజక వర్గానికి సంబంధించి 1395 మహిళా స్వయం సహాయక సంఘాలకు గాను, 996 సంఘాలకు 99.95 లక్షల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. వచ్చిన డబ్బును స్వయం సహాయక సంఘ సభ్యులు ఒక గ్రూప్ గా కూర్చొని, ఆలోచన చేసి, సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మనకు ఇచ్చిన దానిని పదింతలు చేసేలా కార్యాచరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ వై. హన్మంత రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం. అపూర్వ, కార్పొరేటర్లు లక్ష్మి, నీరజ, వైష్ణవి, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడిఓ అశోక్ కుమార్, ఏపిఎం జ్యోతి, మండల సమాఖ్య బాధ్యులు శ్రీలక్ష్మి, ఉపేంద్రమ్మ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుకా మాతా అభిషేకం.....

**కొల్చారం,నవంబర్25(అక్షర కలం):-**





ఆదిశక్తి పరాశక్తి రేణుకా ఎల్లమ్మను దర్శించుకుంటే అన్ని శు భాలే కలుగుతాయని కాముగారి శ్రీకాంత్ గౌడ్ శ్రీజ (శిరీష ) కుటుంబ సభ్యులు అన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ 5 వ వార్షికోత్సవము అనంతరం 27 వ మంగళవారం నాడు మంగళపర్తి గ్రామానికి చెందిన శ్రీకాంత్ గౌడ్ శ్రీజ (శిరీష) కుటుంబ సభ్యులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ఆలయ అర్చకులు బస్వరాజ్ శర్మ మంత్రో చ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, కిరణ్ గౌడ్, భరత్ గౌడ్, శరత్,సురేష్ గౌడ్,సత్యనారాయణ, నర్సిములు గౌడ్,శేఖర్ గౌడ్, సుధాకర్ గౌడ్, నారాయణ గౌడ్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955